
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక



వంటవారు కావలెను
ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయుచున్న టిఫిన్ మరియు మినిమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కలిగిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.
Contact : 9966665060

సంపుటి : 1 సంచిక : 309 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 25 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 309 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 25 September 2024 PAGES : 8 PRICE : 5/-

## దేశాలు, జాతులను ఐక్యం చేయడంలో

# మోదీ కృషి ప్రశంసనీయం




- మోదీ లాంటి రాజనీతి గలవారి నాయకత్వంలో పనిచేయడం మా అదృష్టం
- భారతదేశ స్థానాన్ని కమిటీలో సుస్థిరం చేయడంతోపాటు ప్రపంచ స్థాయి నాయకునిగా ఆయన ఎదిగారు
- తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాల్సిన బాధ్యత జగన్‌కు లేదా..?
- ఆ సాంప్రదాయాన్ని గౌరవించకపోతే తిరుమల ఎందుకు వెళ్లాలి..?
- ఆయనకు వేంకటేశ్వర స్వామిపై నమ్మకం ఉందా..? లేదా..?
- అధికారం ఇచ్చింది సాంప్రదాయాలకు విరుద్ధంగా పని చేయమని కాదు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి**

అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని ఇండియాకు తిరిగి వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి సీఎం నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. "మోదీ లాంటి రాజనీతి గలవారి నాయకత్వంలో పనిచేయడం మా అదృష్టం. భారతదేశ స్థానాన్ని కమిటీలో సుస్థిరం చేయడంతోపాటు ప్రపంచ స్థాయి నాయకునిగా ఆయన ఎదిగారు. దేశాలను, జాతులను ఐక్యం చేయడంలో ప్రధాని కృషి ప్రశంసనీయం. ఐక్యరాజ్య సమితిలో ప్రధాని మోదీ ప్రసంగం ప్రపంచ యవనికపై భారత్ పాత్రను రానున్న రోజుల్లో తెలియజేయనుంది" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు.. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో ఆలయాలపై నిర్లక్ష్యంగా ప్రవర్తించారని మండిపడ్డారు. ఆనాటి భక్తుల మనోభావాలను పాలకులు భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ధ్వజమెత్తారు. తిరుమల శ్రీవారిని జగన్ దర్శించుకోవడంలో ఇబ్బంది లేదు. నిజంగా ఆయనకు శ్రీవారిపై విశ్వసం ఉందా లేదా అనేది ముఖ్యం అని వివరించారు. తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాల్సిన బాధ్యతను విస్మరించారని మండిపడ్డారు.

**సంప్రదాయాన్ని గౌరవించాలి..**

సంప్రదాయం ప్రకారం అన్యమతస్థులు తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. డిక్లరేషన్ ఇచ్చే బాధ్యతను జగన్ మరిచారని మండిపడ్డారు. - మిగతా3లో



## తిరుమల లడ్డూ వ్యవహారంపై

# విచారణకు సిట్ ఏర్పాటు

- సిట్ చీఫ్‌గా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి నియామకం
- ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం
- సిట్ బృందంలో పలువురు కీలక అధికారులకు చోటు

**అమరావతి**

తిరుమల లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యి కల్తీపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ని ఏపీ ప్రభుత్వం ఇవాళ(మంగళవారం) నియమించింది. గుంటూరు రేంజ్ ఐజీగా ఉన్న సర్వ శ్రేష్ఠ త్రిపాఠిని సిట్ అధిపతిగా నియమించింది. సిట్ డీఐజీగా విశాఖ రేంజ్‌లో పనిచేసిన గోపీనాథ్ జెట్టిని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు నియమించారు. సిట్ ఎస్పీగా కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజును నియమించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతు కొవ్వు కలిసిన నెయ్యిని వాడిన వివాదం - మిగతా3లో



### అంతరిక్ష పరిశోధనల్లో పోటీ వద్దు

- ప్రపంచ దేశాలు అంతరిక్ష పరిశోధనల్లో కలిసికట్టుగా ఉండాలి
- అన్ని దేశాలు కలిసి రోదసి పరిశోధనలు చేస్తే, భూమి మీద సమస్యలు ఉండవు
- సంపద అందరికీ సమానంగా అందకపోవడం వల్లే భూమి మీద సమస్యలు
- భారతీయ తొలి వ్యోమగామి రాకేశ్ శర్మ

## సనాతన ధర్మంపై దాడి జరుగుతుంటే

# పట్టించుకోరా



- హిందూవులకు ఇతర మతాల పై ద్వేషం వుండదు
- ప్రకాష్ రాజ్ హిందూ దేవుళ్లపై జోకులేస్తున్నాడు
- సగటు హిందువుకు ఎలాంటి భయం, ఇతర మతాల పైన ద్వేషం ఉండదు
- కనకదుర్గమ్మ రథం, సింహాలు మాయమైతే వైసీపీ నేతలు అపహాస్యం చేసారు
- సగటు హిందువుకు ఎలాంటి భయం, ఇతర మతాల పైన ద్వేషం ఉండదు
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**విజయవాడ**

సగటు హిందువుకు ఎలాంటి భయం, ఇతర మతాల పైన ద్వేషం ఉండదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రాయశ్చిత్త దీక్షకు ఇవాళ మూడోరోజు. మేము రామభక్తులం.. ఆంజనేయస్వామిని పూజిస్తాం. కనకదుర్గమ్మ రథం, సింహాలు మాయమైతే వైసీపీ నేతలు అపహాస్యం చేసారు. సగటు హిందువుకు ఎలాంటి భయం, ఇతర మతాల పైన ద్వేషం ఉండదు. వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డి మతం పుచ్చుకున్నారా లేదా నాకు తెలీదు. జగన్ ను నేను ఎత్తి చూపడం లేదు... మీ సమయంలో జరిగిన అపచారం పై స్పందించాలి. రాజ్యాంగం బాగుండాలి అని పాటుపడుతున్నాం మేము. సెక్యులరిజం అన్ని వైపుల - మిగతా3లో




### ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు చేపట్టాలి

- ప్రపంచవ్యాప్తంగా శాంతి వర్ధిల్లాలి
- సంయుక్తంగా కలిసి ఉండడంలోనే మానవత్వం విజయం సాధిస్తుందని, యుద్ధ రంగంలో కాదు
- ప్రపంచ శాంతి, అభివృద్ధి కోసం .. ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు కీలకం
- అన్ని విధాలుగా సహకరించడానికి భారతదేశం సిద్ధంగా ఉంది
- విజయవంతంగా మూడు రోజుల అమెరికా పర్యటన
- ఢిల్లీకి బయలుదేరిన ప్రధాని మోదీ



### నేనే అలాంటి వాడినైతే రూ.3000 కోట్లు నా జేబులో పడేవి

- అవినీతిపరుడైన వ్యక్తి వయో వృద్ధులకు ఉచిత తీర్థయాత్రల పథకాన్ని ప్రవేశపెడతాడా
- ఇంతకుముందు ఢిల్లీలో ఏడెనిమిది గంటల పాటు విద్యుత్ కోతలు ఉండేవి
- కానీ ఇప్పుడు నిరంతర విద్యుత్ అందిస్తున్నాం
- కేజ్రీవాల్ నిజాయితీపరుడని నమ్మితేనే ఓటు ఓటేయండి



## ఏపీ మహిళా కమిషన్ చైర్మన్

# గజ్జెల లక్ష్మికి ఉద్వాసన

- ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పదవికి గజ్జెల లక్ష్మి రాజీనామా
- ఆగస్టులోనే పదవీకాలం ముగిసిపోవడంతో రాజీనామా
- పదవీకాలం పూర్తయిందంటూ మెమో జారీ చేసిన ప్రభుత్వం
- అందుకే రాజీనామా చేసిన గజ్జెల లక్ష్మి

# నామినేటెడ్ పోస్టుల జాతర

- నామినేటెడ్ పదవుల భర్తీ..
- 20 కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియామకం
- జనసేనకు 3, బీజేపీకి ఒక పోస్టు కేటాయింపు
- ఆర్టీసీ ఛైర్మన్‌గా కొనకళ్ల నారాయణ
- వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా అబ్దుల్ అజీజ్
- శాప్ ఛైర్మన్‌గా రవి నాయుడు
- 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్‌గా లంకా దినకర్



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇవాళ మొత్తం 20 మందిని నియమించింది ప్రభుత్వం.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సామాన్య కార్యకర్తలకు పెద్ద పీట వేసింది. 99 మందితో తొలి నామినేటెడ్ పదవుల జాబితాను మంగళవారం ప్రకటించింది. అందులో బీసీ, ఎస్సీ, మైనార్టీ, ఎస్టీలకు పెద్ద పీట వేసింది. 11 మంది క్లస్టర్ ఇంఛార్జ్‌లకు పదవులు కేటాయించింది. ఇందులో బీజేపీ నుంచి ఒకరు, జనసేన పార్టీ నుంచి ముగ్గురు ఉన్నారు. ఆర్టీసీ ఛైర్మన్‌గా కొనకళ్ల నారాయణ, వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా - మిగతా3లో

# సనాతన ధర్మంపై దాడి జరుగుతుంటే పట్టించుకోరా

-మొదటిపేజీ తరువాయి

నుంచీ రావాలి. సాటి హిందువులు తోటి హిందువులను తిట్టడం ఆక్షేపణీయం. మసీదులో చిన్న అపచారం జరిగితే ఇలాగే మాట్లాడతారా.. హిందువుల పట్ల ఎలా మాట్లాడతారు. పొన్నవోలు సుధాకర్ పొగరుగా మాట్లాడారు... తమాషాలుగా ఉందా.. సరదాలుగా ఉన్నాయా.. అపవిత్రం జరిగిందని మాట్లాడాను.. మాట్లాడకూడదా. ప్రకాష్ రాజ్ కూడా చెపుతున్నా... సెక్యులరిజం టూవే.. ఒన్ వే కాదు. ప్రకాష్ రాజ్ అంటే గౌరవం ఉంది.. కానీ ఆయన సరిగా మాట్లాడాలి. సనాతన ధర్మం పై దాడి జరిగినపుడు మాట్లాడకూడదా. ప్రకాష్ రాజ్ గారూ.. మేం చాలా బాధపడ్డాము.. మీకు ఇదంతా హాస్యం కావచ్చు, మాకు ఇదంతా చాలా బాధ. ఇష్టానికి సనాతన ధర్మం పై మాట్లాడుతున్నారని అన్నారు. మీరు సరస్వతీ దేవి, దుర్గాదేవి లపై జోకులు వేస్తారా.
సనాతనధర్మ రక్షణ అనేది గుడికెళ్ళే ప్రతీ హిందువు బాధ్యత కాదా. మదమెక్కి పొన్నవోలు మాట్లాడుతున్నారు. నామీద కోర్టులో కేసులేసుకోండి. సనాతన ధర్మం గురించి మాట్లాడితే రోడ్లమీదకు లాగుతాం పొన్నవోలుగారు. భూమన కరుణాకర రెడ్డిగారి నాశనం మొదలైంది. వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డి కూడా విచారణకు రావాలి. టీటీడీ మాజీ ఈఓ ధర్మారెడ్డి మాయమైపోయారు. ధర్మారెడ్డి హిందువా.. బిడ్డ చనిపోయిన పదకొండు రోజుల్లోపు గుడికి వస్తారా. ఇస్లాం, ముస్లిం లకు జరిగితే ఇలాగే ఉంటారా. సనాతన ధర్మం కోసం పోరాటం చేస్తే.. చనిపోవడానికి సిద్ధం నేను. మీ ప్రభుత్వాన్ని పడకొట్టిన ప్రజలు.. ఏమీ చేయలేరు అనుకుంటున్నారా. మీ మౌనంతో తరాలు నాశనం అయిపోతాయి. భారతదేశపు సినిమా అభిమానులు అందరూ హిందువులు కాదా. ఇస్లాం మీద గొంతెత్తితే రోడ్ల మీదకు వచ్చి కొడతారని మీకు భయం. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా సైలెంట్ గా ఉండాలి... మాట్లాడితే చాలా మంచిగా మాట్లాడాలని అన్నారు.

**మౌనాన్ని చేతకాని తనంగా తీసుకోవద్దు...**

తిరుమల లడ్డూ విషయంలో జరిగిన అపవిత్రతపై మూడు రోజులుగా ప్రాయశ్చిత్త దీక్ష చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ దుర్గగుడిలో శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హిందూ మతానికి, సనాతన ధర్మానికి ఇంత అవమానం జరుగుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని హిందువులను ప్రశ్నించారు. ఇదే వేరే మతంలో వేర ప్రాంతంలో జరిగి ఉంటే పరిస్థితి ఇలానే ఉండేదా అని ప్రశ్నించారు. హిందువుల మౌనాన్ని చేతకానితనంగా భావిస్తున్న కొందరు ఇష్టం వచ్చినట్టు మట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా పలువురు చేసిన కామెంట్స్‌పై ఫైర్ అయ్యారు. సెక్యులరిజం అంటే రెండు వైపుల నుంచి ఉండాలని... ఒకవైపు ఆలోచించే వాళు



సనాతన ధర్మంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు పవన్ కల్యాణ్. ఇప్పటికి జరిగింది చాలన్నారు. హిందువుల్లో ఓపిక నశించిందని... తన లాంటి వాళ్లు తలచుకుంటే సనాతన ధర్మంపై పోరాటం చేస్తే అడ్డుకునే వాళ్లు దేశంలోనే ఎవరూ లేరని హెచ్చరించారు. పొన్నవోలు, సుబ్బారెడ్డి, కురణాకర్ రెడ్డి, ప్రకాశ్ రాజ్ లాంటి వాళ్లు మాట్లాడే ప్రతి మాట వందసార్లు ఆలోచించి మాట్లాడాలని సూచించారు. లేకుంటే పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. చిన్నప్పటి నుంచి తాను సనాతన ధర్మాన్ని నిష్టతో పాటించామని ఇంట్లో ఎప్పుడూ రామనామ జపం వినిపించేదన్నారు పవన్ కల్యాణ్. పండగల టైంలో తప్ప ఆ విషయాన్ని పెద్దగా ప్రొజెక్టు చేసుకోమని... తానే కాదు... ఏ హిందువైనా సరే అలానే చేస్తాదని చెప్పుకొచ్చారు. అవసరమైన సమయాల్లోనే ఆధ్యాత్మిక విషయాలు పంచుకుంటారని తెలిపారు. ఏ హిందువైనా అన్ని మతస్తులు సమాన భావంతో చూస్తుంటారని రాజుల కాలం నుంచి ఈ సంప్రదాయం వస్తుందని అన్నారు. దేశంలో హిందువులకు భయంగాని, వేరే మతం, వ్యక్తిపై ద్వేషంగాని ఉండదన్నారు. పురానత కాలం నుంచి ఏ మతస్తులు, ఏ దేశస్తులు వచ్చినా సమానంగా తీసుకుంటారు. కానీ ఇక్కడ హిందువులే హిందువులకు శత్రువుగా మారుతున్నారని సనాతన ధర్మంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంట్లో హిందూ సంప్రదాయాలను పాటించే వారంతా మీడియా కనిపించే వేరే వేదికలపై తన సంప్రదాయాలను, కించపరిచేలా మాట్లాడుతుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్లుగా వైసీపీ పాలనలో ఇదే జరిగిందన్నారు. కనకదుర్గమ్మ అమ్మవారి సింహాలు మాయమైనప్పుడు, విజయనగరంలో విగ్రహాలు తలలు విరగ్గొట్టినప్పుడు కూడా ఇలాంటి కూతలు విన్నామన్నారు. హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడేవాళ్లంతా కూడా హిందువులేనన్నారు పవన్. వాళ్లంతా ఉన్నత పదవుల్లో ఉన్నవాళ్లేనని గుర్తు చేశారు. ఇప్పుడు తప్పు జరిగిందని చెబుతుంటే... పదవులు అనుభవించి వాళ్లు వెటకారం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, వాళ్ల ఫ్యామిలీ మెంబర్స్ ఏ మతం పుచ్చుకున్నరో తనకు తెలియదని అది అవసరం లేదని అన్నారు. కానీ వాళ్లంతా గతంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నందున బాధ్యత తీసుకోవాలని సూచించారు. హైందవ ధర్మాన్ని కాపడతాననీ కీలకమైన పదవులు స్వీకరించారని అందుకే జరిగిన వాటికి బాధ్యత వహించాలని హితవు పలికారు. జరిగిన ఉదంతంలో జగన్‌ను బ్లేమ్ చేయడం లేదన్న పవన్ కల్యాణ్ వారి ఆధ్వర్యంలో జరిగిన తప్పులు మాత్రమే గుర్తించామన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుంటే ఇలా మాట్లాడటానికి తమకు వేరే పనులు లేక కాదన్నారు. స్పష్టమైన ఆధారాలతోనే ఇలాంటి వాటిపై స్పందిస్తారని తెలిపారు. దీన్నే అడ్డం పెట్టుకొని రచ్చ చేయాల్సిన అవసరం తమకు లేదన్నారు పవన్ కల్యాణ్. అలా చేయాలనుకుంటే ... రాముడి విగ్రహ శిరచ్ఛేదన జరిగినప్పుడే గొడవ చేసే వాడినన్నారు. గొడవ పెట్టుకోవాలంటే చాలా సులభమని చెప్పుకొచ్చారు. ప్రజలు బాగుండాలని, రాజ్యాంగం అమలు కావాలని కోరుకునే వాళ్లమన్నారు పవన్. కానీ ఇక్కడ సెక్యులరిజమ్ పేరుతో ఒకవైపే మాట్లాడే వాళ్లను చూస్తే బాధగా ఉందన్నారు. సెక్యులరిజం అంటే రెండువైపుల నుంచి ఉండాలనే సూత్రాన్ని మర్చిపోతున్నారని మండిపడ్డారు. ఇదే చాలా మంది హిందువులకు ఆవేదన కలిగిస్తోందన్నారు. ఇప్పుడే జరిగిందని కాదని... దశాబ్ధాలుగా ఇదే జరుగుతోందన్నారు. వ్యక్తిగత హిందూ ధర్మాలను పాటిస్తున్న వారే తోటి హిందువులను తిడుతున్నారని అన్నారు. ఈ పరిణామాలపై ఎవర్నీ నిందించడం లేదన్న పవన్ కల్యాణ్... బాధ్యత తీసుకున్న హిందువులు మాత్రం కచ్చితంగా మాట్లాడాలని గట్టిగా చెప్పారు. విగ్రహాలు పోతే ఇళ్లు కట్టుకుంటాం అంటూ గతంలో మాట్లాడారని గుర్తు చేశారు. ఇదే విషయంలో మసీదులో ఇలాంటివి జరిగితే మాట్లాడతారా అని ప్రశ్నించారు. హిందువులు పట్టించుకోరని ఇష్టం వచ్చినట్టు మాట్లడతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ఎవరో ఒకరు మాట్లాడిన ప్రతిసారీ రాలేకపోతున్నాం. అందుకే సనాతన ధర్మ బోర్డు ఉండాలని మేం ప్రతిపాదించాం. ప్రతిసారి కూర్చోబెట్టి డిఫెండ్ చేసుకోలేం. ఇది ప్రతి సగటు హిందువు ధర్మం. ఇదే వేరే మతంపై దాడి చేస్తే ఎంత మంది రియాక్ట్ అవుతారు... మీరు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయమని చెప్పడం లేదు. కానీ కనీసం కోపాలు రాకపోతే ఎలా. గుడికి వెళ్లే ప్రతి హిందువు బాధ్యత కాదా... మా బాధ్యతేనా మీకు లేదా. ధర్మాన్ని పరిరక్షించడం మీ బాధ్యత కాదాతిరుమల లడ్డూలో జరిగిన అపచారానికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్నారు. అందులో భాగంగా ఇవాళ దుర్గగడిలో శుద్ధి కార్యక్రమం చేపట్టారు. ఆలయానికి వెళ్లిన డిప్యూటీ సీఎంను అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అక్కడు చేరుకున్న పవన్ కల్యాణ్ ఆలయ మెట్లను శుభ్రం చేశారు.

# నామినేటెడ్ పోస్టుల జాతర

-మొదటిపేజీ తరువాయి

అబ్దుల్ అజీజ్, శాప్ చైర్మన్‌గా రవి నాయుడిని ప్రభుత్వం నియమించింది.
ఒక క్లస్టర్ ఇంఛార్జీను చైర్మన్ పదవిలో నియమించింది. అలాగే ఆరుగురు యూనిట్ ఇంఛార్జ్‌లకు పదవులు కేటాయించింది. 20 కార్పొరేషన్లకు చైర్మన్లు, ఒక కార్పొరేషన్‌కు వైస్ చైర్మన్‌తోపాటు వివిధ కార్పొరేషన్లకు సభ్యులను సైతం కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల్లో 99 శాతం పదవులు యువతకే ప్రాధాన్యత ఇచ్చింది. పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు సీఎం చంద్రబాబు ఈ పదవులు కేటాయించారు.
గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కించుకోలేక పోయిన వారికి.. అలాగే పొత్తుల్లో భాగంగా టిక్కెట్లు త్యాగం చేసిన వారికి ఈ నామినేటెడ్ పోస్టుల భర్తీలో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఆ క్రమంలో టీడీపీ -16, జనసేన -3, బీజేపీ -1 చొప్పున మొత్తం 20 నామినేటెడ్ పోస్టుల భర్తీ చేశారు.

**నామినేటెడ్ పోస్టుల చైర్మన్లు వీరే..**

ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ - నూకసాని బాలాజీ
ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణ
వక్ఫ్ బోర్డు అబ్దుల్ అజీజ్
శాప్ రవి నాయుడు
ఏపీ హౌసింగ్ బోర్డు బత్తుల తాతయ్య బాబు
ఏపీ ట్రైకార్ బోగారం శ్రీనివాసులు
ఏపీ మారిటైమ్ బోర్డు దామచెర్ల సత్య
ఎస్ఈఈడీఏపీ దీపక్ రెడ్డి
20 పాయింట్ ఫార్ములా దినకర్ లంక(బీజేపీ)
ఏపీ మార్క్ ఫెడ్ కర్రోత్తు బంగర్రాజు
ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ మన్నె సుబ్బారెడ్డి
ఏపీఐఐసీ మంతెన రామరాజు
ఏపీ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నందం అబద్దయ్య
ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం
ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ %-% పీలా గోవింద సత్యనారాయణ
లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పిల్లి మాణిక్యాల రావు
ఏపీ స్టేట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ పీతల సుజాత
ఏపీ ఎంఎస్ఎంఈ డీసీ తమ్మిరెడ్డి శివశంకర్(జేఎస్‌పీ)

# కర్నూలులో హై కోర్టు బెంచ్ బ్యాక్ స్టెప్

**కర్నూలు :** కర్నూలులో హైకోర్టు పెడతామని దాన్నే న్యాయరాజధానిగా పిలుస్తామని ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్ ప్రకటించారు. ఐదేళ్లలో కనీసం హైకోర్టు బెంచ్ కోసం కూడా సిఫారసు చేయలేదు. పైగా సుప్రీంకోర్టులో కర్నూలులో హైకోర్టు అనే విధానాన్ని విరమించుకున్నామని చెప్పారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం మాత్రం కర్నూలు న్యాయవాదుల డిమాండ్ ను తీర్చాలని అనుకుంటోంది. అందుకే కర్నూలులో హైకోర్టు బెంచ్ ను ఏర్పాటు చేయాలని సిఫారసు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించుకున్నారు. అమరావతికి అసెంబ్లీలో ఏకగ్రీవం తీర్మానం చేసిన తర్వాత.. అక్కడ జరుగుతున్న పనులకు సంబంధించి జరిగిన ప్రచారంతో.. ఇతర ప్రాంతాల్లో వ్యతిరేకత వచ్చింది. అది టీడీపీ ఓటమికి కారణం అయింది. వైసీపీ ఈ రాజకీయాన్ని అర్థం చేసుకుని మూడు రాజధానుల విధానాన్ని గెలిచిన తర్వాత తెరపైకి తెచ్చింది. అందులో భాగంగా కర్నూలులో న్యాయరాజధానిని ప్రతిపాదించింది. అక్కడి జగన్నాథ గట్టులో హైకోర్టును నిర్మిస్తామని అప్పటి కర్నూలు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రకటించారు. కానీ ఒక్క అడుగు ముందుకు పడలేదు. గత ఎన్నికల్లో వైసీపీ వాదనను ఎవరూ నమ్మలేదు. అన్ని సీట్లలో ఓడించారు. అయితే అక్కడి ప్రజల్లో ఉన్న కోరికను మాత్రం.. నెరవేర్చాలని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. హైకోర్టు బెంచ్ అనేది పూర్తిగా సుప్రీంకోర్టుకు సంబంధించిన అంశం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు మాత్రమే పెట్టగలదు. కానీ ప్రత్యేక బెంచ్ అవసరం ఉందని గట్టిగా సిఫారసు చేస్తే మాత్రం అనుమతి లభించవచ్చు. చంద్రబాబునాయుడు ఈ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ప్రతిపాదనకు ఆమోద ముద్ర వేసి. తదుపరి కార్యాచరణను న్యాయశాఖకు అందించారు. రాజకీయంగా చంద్రబాబు ఈ సారి ఎలాంటి




అపోహలకు తావు లేకుండా నిర్ణయాలు తీసుకోవాలనుకుంటున్నారు. భారతీయ జనతాపార్టీ, జనసేన కూడా కర్నూలులో హైకోర్టు బెంచ్ కు ఆమోదం తెలిపారు. అందరి సహకారంతో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడానికి అన్ని అవకాశాలు ఉంటాయని భావిస్తున్నారు. గట్టి ప్రయత్నాలు చేస్తే రెండేళ్లలోపే కర్నూలులో హైకోర్టు బెంచ్ రావచ్చుని అంచనా వేస్తున్నారు. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో అమరావతిపై ఎక్కువ దృష్టి పెట్టారు. అలాగని ఇతర ప్రాంతాలపై నిర్లక్ష్యం చేయలేదని.. అభివృద్ధి వికేంద్రీకరణ చేశామని.. పరిశ్రమల్ని రాయలసీమకు ఎక్కువగా వచ్చేలా చేశామని టీడీపీ నేతలు చెబుతూ ఉంటారు. రాజధాని అమరావతిలో 100 ఎకరాల విస్తీర్ణంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ద్వారా ఇంటర్నేషన్ లా స్కూల్ ఏర్పాటును ముందుకు తీసుకువెళ్లాలని సీఎం సూచించారు. బెంగుళూరుకు చెందిన నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ, గోవాలోని ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థల తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యుత్తమ ఇనిస్టిట్యూట్ ను అమరావతిలో ఏర్పాటు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జూనియర్ న్యాయవాదులకు నెలకు గౌరవ వేతనం కింద రూ.10 వేలు ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పామని...ఆ మేరకు చెల్లించేందుకు ప్రక్రియ ప్రారంభించాలని సీఎం అధికారలకు సూచించారు. జూనియర్ న్యాయవాదులకు శిక్షణ కేంద్రం కోసం అకాడమీ ఏర్పాటు అంశంపైనా కసరత్తు చేయాలని సూచించారు. అనంతరం ప్రాసిక్యూషన్ విభాగంపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇప్పటి వరకు నమోదైన కేసులు, రుజువైన నేరాల అంశంలో శిక్షపడే శాతం పెరగాలని...దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసే పద్ధతులను అవలంభించాలని సీఎం సూచించారు. తప్పు చేసిన వారికి శిక్ష పడుతుంది అనే నమ్మకం కలిగేలా ప్రాసిక్యూషన్ ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడే విషయంలో లిటిగేషన్లు పెట్టాలే కానీ...అనవసర వివాదాలు తెచ్చేలా లిటిగేషన్ ప్రభుత్వం నుంచి ఉండకూడదని సీఎం వ్యాఖ్యానించారు. న్యాయ శాఖపై మరింత సమగ్రంగా సమీక్ష చేయాల్సి ఉందన్నముఖ్యమంత్రి...మరిన్ని వివరాలతో రావాలని అధికారులను ఆదేశించారు.కానీ ప్రజల్లో ఆ వాదన ఎక్కువగా నిలబడలేదని ఫలితాలు నిరూపించాయి. ఈ సారి అలాంటి కమ్యూనికేషన్ గ్యాప్‌కు చాయిస్ ఇవ్వకుండా చేయాలని అనుకుంటున్నారు. ప్రజల్లో ఎక్కువగా ఉన్న ప్రాంతీయ డిమాండ్ లను నెరవేర్చాలనుకుంటున్నారు. అందుకే హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

## దేశాలు, జాతులను ఐక్యం చేయడంలో మోదీ కృషి ప్రశంసనీయం

-మొదటిపేజీ తరువాయి

సంప్రదాయాన్ని గౌరవించకుంటే తిరుమల ఎందుకు వెళ్లాలని ప్రశ్నించారు. సంప్రదాయాలకు అనుగుణంగా పనిచేయాలని గతంలో ప్రజలు అధికారం అప్పగించారు. అందుకు జగన్ విరుద్ధంగా వ్యవహరించారు.
గత ఐదేళ్లలో దేవాలయాల్లో జరిగిన ఘటనల పట్ల జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా ప్రవర్తించి భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సుదీర్ఘ పోస్టు పెట్టారు. జగన్ దేవుడిని దర్శించుకోవచ్చుని.. అయితే, ఆయనకు వెంకటేశ్వర స్వామిపై నమ్మకం ఉందా..? లేదా..? అనేది ముఖ్యం అన్నారు. నమ్మకం ఉంటే అన్యమతస్థులు సాంప్రదాయం ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాలి కదా..? అని ప్రశ్నించారు. డిక్లరేషన్ ఇవ్వాల్సిన బాధ్యత జగన్‌కు లేదా..? అని నిలదీశారు.'వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి దేవుడిని దర్శించుకోవచ్చు. అయితే ఆయనకు వేంకటేశ్వర స్వామిపై నమ్మకం ఉందా..? లేదా..? అనేది ముఖ్యం. నమ్మకం ఉంటే అన్యమతస్థులు సాంప్రదాయం ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాలి. డిక్లరేషన్ ఇవ్వాల్సిన బాధ్యత ఆయనకు లేదా..? ఆ సాంప్రదాయాన్ని గౌరవించకపోతే తిరుమల ఎందుకు వెళ్లాలి..? అధికారం ఇచ్చింది ముఖ్యమంత్రిగా కానీ సాంప్రదాయాలకు విరుద్ధంగా పని చేయమని కాదు. అది అడిగితే బూతులు తిట్టారు. వైసీపీ హయాంలో దేవాలయాల్లో జరిగిన ఘటనల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఆంజనేయస్వామికి చెయ్యి నరికేస్తే ఏమైంది బొమ్మే కదా..? అన్నారు.హనుమంతుడు బొమ్మా..? వెంకటేశ్వరస్వామి బొమ్మా?? రాములవారి తల తీసేస్తే ఏముంది ఇంకో విగ్రహం పెట్టుకోవచ్చు కదా? అన్నారు. రథం కాలిపోతే.. ఏముందీ తేనెటీగలు వచ్చాయి అన్నారు. తిరుమల పోటులో అగ్ని ప్రమాదం జరిగితే ఏమౌతుంది అని అడిగారు. ఇలా నిర్లక్ష్యంగా ప్రవర్తించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. అందుకే భగవంతుడికి అందరం క్షమాపణ చెప్పాలి. ఇక భగవంతుడే చూసుకుంటాడు. ఏ మతమైనా సరే కానీ, వేరే వారిని చులకనగా చూడటం కరెక్టు కాదు. అపచారం చేసి అబద్ధాలను నిజాలుగా చేయాలని చూడటం స్వామి ద్రోహం' అని చంద్రబాబు అన్నారు.ఆయన (వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి) దేవుడిని దర్శించుకోవచ్చు. అయితే ఆయనకు వేంకటేశ్వర స్వామిపై నమ్మకం ఉందా లేదా అనేది ముఖ్యం. నమ్మకం ఉంటే అన్యమతస్థులు సాంప్రదాయం ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాలి. డిక్లరేషన్ ఇవ్వాల్సిన బాధ్యత నీకు లేదా? ఆ సాంప్రదాయాన్ని గౌరవించకపోతే నువ్వు తిరుమల ఎందుకుఅని ప్రశ్నించారు.

## తిరుమల లడ్డూ వ్యవహారంపై విచారణకు సిట్ ఏర్పాటు



-మొదటిపేజీ తరువాయి

ఏపీలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఈ అంశంలో నిజానిజాలు తేలాలంటూ హిందూ ధార్మిక సంస్థలు, సామాన్యుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్లు వినిపిస్తున్న నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది.
తిరుమల లడ్డూ వ్యవహారంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. సిట్ చీఫ్‌గా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని నియమించింది. ఈ మేరకు నేడు ఉత్తర్వులు జారీ చేసింది.
ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్దన్ రాజు ఉండనున్నారు. వీరితో పాటు మరికొందరు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు ఉండనున్నారని ప్రభుత్వం వివరించింది. కాగా లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారంపై సిట్ వేస్తామని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇదివరకే సంకేతాలు ఇచ్చారు. సిట్ చీఫ్ ఎంపికపై కసరత్తు పూర్తవడంతో ప్రభుత్వం ఇవాళ ఈ ప్రకటన చేసింది. మరోవైపు వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు వినియోగించినట్లు ఎన్‌డీడీబీ తన నివేదికలో స్పష్టం చేసింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లో తీవ్ర కలకలం రేగింది. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించిన నిజనిజాలు వెలుగులోకి తీసుకువచ్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా చంద్రబాబు ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. మరోవైపు ఈ ఘోర అపచారం నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం.. సోమవారం శాంతి హోమం నిర్వహించింది. అనంతరం శ్రీవారు కొలువు దీరిన ఆనంద నిలయంతోపాటు తిరుమాడ వీధుల్లో తిరుమల పూజారులు సంప్రోక్షణ నిర్వహించారు.

## ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ గజ్జెల లక్ష్మికి ఉద్వాసన

**అమరావతి :** ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ గజ్జెల లక్ష్మికి కూటమి ప్రభుత్వం ఉద్వాసన పలికింది. ఆమె పదవి కాలం ఆగస్టులోనే ముగియడంతో వెంటనే తొలగించాలని ఏపీ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం సంబంధిత శాఖకు ఆదేశాలు ఇస్తూ నిన్ననే ప్రభుత్వం నోటీసులు ఇవ్వడంతో చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్టు మంగళవారం గజ్జెల లక్ష్మి ప్రకటించారు. 2026 మార్చి 15 వరకు ఆమె పదవీకాలం ఉన్నా అర్ధాంతరంగా తొలగించడాన్ని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవి నుంచి తొలగించడంపై న్యాయ పోరాటం చేస్తానని ఆమె వెల్లడించారు.



వాసిరెడ్డి పద్మ రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో ఈ ఏడాది మార్చిలో గజ్జెల వెంకట లక్ష్మిని అప్పటి వైసీపీ ప్రభుత్వం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆమెను ఎన్నికలకు రెండు నెలల ముందు ఏపీ మహిళా కమిషన్ చైర్మన్‌గా నియమించారు. మరోవైపు ముంబై నటి కాదంబరి జత్వాని వ్యవహారంలో గజ్జెల లక్ష్మి ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఆమె ముంబైకి చెందిన వ్యక్తి కావటంతో మహారాష్ట్ర మహిళా కమిషన్‌ను ఆశ్రయించాలంటూ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. టీడీపీ నేతలు కూడా ఈ వ్యాఖ్యలపై మండిపడ్డారు.
వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా వాసిరెడ్డి పద్మ బాధ్యతలు స్వీకరించారు. 2024 ఆగస్టు 25 వరకు ఆమె పదవిలో కొనసాగే అవకాశం ఉన్నప్పటికీ... మార్చి నెలలోనే వాసిరెడ్డి పద్మ రాజీనామా చేశారు. ఆమె స్థానంలోనే గజ్జెల లక్ష్మి నియమితులయ్యారు. పదవీకాలం ఆగస్టులోనే ముగిసిపోయినప్పటికీ లక్ష్మి కొనసాగడంతో ప్రభుత్వం మెమో జారీ చేసింది. కాగా ముంబయి నటి కాదంబరి జెత్వానీ వ్యవహారంపై గజ్జెల లక్ష్మి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఇతర రాష్ట్రాల మహిళల విషయంలో తాము జోక్యం చేసుకోలేమని, సుమోటోగా తీసుకోలేమని అనడం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# మాగుంట పార్వతమ్మ పరిస్థితి విషమం



## ఆందోళనలో కుటుంబ సభ్యులు, మాగుంట అనుచరులు, శ్రేయోభిలాషులు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 24)**

మాజీ పార్లమెంట్ సభ్యులు, స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్‌రెడ్డి స్వయాన వదిన మాగుంట పార్వతమ్మ పరిస్థితి విషమంగా ఉంది. అందిన సమాచారం మేరకు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. కొద్ది వారాలుగా వెంటిలేటర్ పై అత్యవసర చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు అపోలో డాక్టర్లు ధృవీకరించారు. ఇదే విషయాన్ని వారి కుటుంబ సభ్యులు కూడా తెలిపారు. గత కొన్ని నెలల కిందట ఆమె కుమారుడు అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ నెల్లూరు జిల్లాలోనే కాక రాష్ట్రంలోని మాగుంట కుటుంబానికి ఒక ప్రత్యేకత ఉంది. విషయం తెలుసుకున్న మాగుంట అనుచరులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషి అయోమయానికి గురయ్యారు.

# జిల్లాకు వరించిన మూడు ఛైర్మన్ పదవులు

## టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా డాక్టర్ నూకసాని
## సముద్రయాన బోర్డు ఛైర్మన్‌గా దామచర్ల సత్య
## 20 పాయింట్ ఫార్ములా కార్పొరేషన్ ఛైర్మన్‌గా లంకా దినకర్





**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, సెప్టెంబర్ 24)**

రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం వెలువడిన 20 కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల్లో ప్రకాశం జిల్లాకు మూడు దక్కాయి. అందులో రెండు టీడీపీ కైవసం చేసుకోగా మూడోది బిజెపికి దక్కింది. డాక్టర్ నూకసాని బాలాజీ టీడీపీ కష్టకాలంలో ఉన్నప్పటి నుంచి పార్టీ వెంటే ఉంటూ జిల్లాలో పార్టీ అభివద్ధికి కృషి చేశారు. ఒంగోలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడిగా ప్రస్తుతం వ్యవహరిస్తున్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించినప్పటికీ రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ఆయనకు టిక్కెట్ దక్కలేదు. అయినప్పటికీ పార్టీకి వీరవిధేయుడిగా ఉంటూ జిల్లాలో పార్టీ బాధ్యతలు చూసుకుంటున్న సమయంలో డాక్టర్ నూకసాని బాలాజీకి రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమించింది. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ పార్టీ కష్టపడిన వ్యక్తులను ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. అవసరమైనపుడు వారి సేవలను వినియోగించుకుంటుందన్నారు. ఛైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రి, యువ నేత నారా లోకేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కొండపి నియోజకవర్గం ఎస్సీలకు కేటాయించినప్పటికీ గత మూడు దఫాలుగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు బాధ్యతలు భుజాన వేసుకుని ఆర్థికంగా సైతం అండగా ఉంటూ ప్రస్తుత మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామిని గెలిపించుకోవడంలో దామచర్ల సత్య కీలకంగా నిలిచారు. ఈ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం మంత్రి సురేష్ పై డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామిని గెలిపించుకోవడంలో దామచర్ల సత్య పాత్ర కీలకం. అప్పుడే దామచర్ల సత్యకు సముచిత స్థానం కల్పిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం వెలువడిన కార్పొరేషన్ ఛైర్మన్‌లలో రాష్ట్ర సముద్రయాన బోర్డు ఛైర్మన్‌గా దామచర్ల సత్య ను నియమించారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ కష్టపడే వారికి పార్టీ తప్పక గుర్తింపునిస్తుందన్నారు. తనను ఛైర్మన్ పదవికి ఎంపిక చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత, (తరువాయి 4లో...)

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం శ్రద్ధ

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 24)**



ప్రతినిత్యం సమాజ ఆరోగ్య రక్షణను కోరుకునే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం ఒంగోలు మున్సిపల్ కార్యాలయ ఆవరణ నందు "స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమాల్లో భాగంగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్, ఒంగోలు నగర పాలక సంస్థ వారి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరీక్షలకు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, భారత దేశ ప్రధాన మంత్రి శ్రీకారం చుట్టిన ' స్వచ్ఛ భారత్ మిషన్ ' కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరము మహాత్మా గాంధీ గారి జయంతి రోజున ఆయనకు నివాళులు అర్పించేందుకు అక్టోబర్ 2వ తారీకున "స్వచ్ఛ భారత్ దివాస్"గా జరుపుకుంటున్నామని, అందులలో భాగంగా 15 రోజుల ముందు అనగా సెప్టెంబర్ 17 వ తారీకు నుండి అక్టోబర్ 2వ తారీకు వరకు 'స్వచ్ఛతా హి సేవ ' కార్యక్రామాలను జిల్లా వ్యాప్తంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ నెల 17న ర్యాలీ కూడా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. పట్టణ ప్రాంతాల్లో పురపాలక శాఖ ద్వారా, గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా పారిశుద్ధ్య కార్మికులు వారి ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచడానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అన్నీ ప్రాంతాల్లో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుచున్నదని, పారిశుద్ధ్య కార్మికులు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలు రకాల వేదికల ద్వారా స్వర్ణాంధ్ర (ఏ2047 పై అవగాహన కల్పించడం జరుగుతోందని, ఈ ప్రక్రియలో భాగంగా గ్రామసభల ద్వారా, గౌరవ ముఖ్యమంత్రి వీడియో సందేశం ద్వారా, కరపత్రాల ద్వారా, పోస్టర్ల ద్వారా, క్యూబర్ కోడ్ ద్వారా, ప్రతి ఇంటికీ సమాచారం చేరవేయడం ద్వారా, రాష్ట్ర పౌరులందరూ ఈ అభివృద్ధి ప్రక్రియలో భాగస్వాములే కాబట్టి సరైన ప్రణాళిక ద్వారా మీకు మరింత మెరుగ్గా సేవలందించే అవకాశం కల్పించడానికి ప్రజలందరూ తమ అభిప్రాయాన్ని తెలియచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ప్రజలు తమ అభిప్రాయాలూ తెలుపుతూ స్వర్ణాంధ్ర ఏ2047 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, పగలు, రాత్రి తేడా లేకుండా ప్రజారోగ్యం కోసం పనిచేసే కార్మికుల ఆరోగ్యం పట్ల శ్రద్ధతో రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నదన్నారు. సమాజంలో పారిశుద్ధ్య కార్మికులు ఎంతో కీలకమన్నారు. వారు లేకుంటే ప్రజలు రోగాల బారిన పడడం తప్పదని పేర్కొన్నారు. వారి ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు గ్లౌజులు, మాస్కులు,షూస్ వాడటం వంటి జాగ్రత్తలు తీసుకుంటూ పారిశుద్ధ్య విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ రోజు ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరాన్ని ప్రతి పారిశుద్ధ్య కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ మన ఆరోగ్య రక్షణకు పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ కార్డులు కూడా జారీచేయడం జరిగిందని, కష్టపడి పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అండగా వుంటూ వారికి (తరువాయి 4లో...)

# గుండ్లకమ్మను మరచిన గత ప్రభుత్వం

## కూటమి ప్రభుత్వం వచ్చాక గుండ్లకమ్మకు రూ. 8 కోట్లు కేటాయించాం
## సాగు నీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధలి
## త్వరలోనే కాల్వల పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి
## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)**

గత ప్రభుత్వ పాలకులు రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. పులిచింతల, అన్నమయ్య, గుండ్లకమ్మ ప్రాజెక్టులే ఇందుకు ఉదాహరణలు అని మంత్రి తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా వెల్లంపల్లి పొగాకు బోర్డుకు చేరుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ పొగాకు కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. (తరువాయి 4లో...)

# శ్రీవారి బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా జరగాలి

## రాష్ట్ర ప్రజలపై స్వామివారి కరుణా కటక్షాలు, ఆశీర్వాదాలు ఉండాలి
## దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, తిరుమల, సెప్టెంబర్ 24)**

అక్టోబర్ 4వ తేదీ నుంచి జరగనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా జరిగేలా, రాష్ట్ర ప్రజల పై తిరుమల శ్రీవారి కరుణా కటక్షాలు, ఆశీర్వాదాలు ఉండాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. నేటి మంగళవారం తిరుమల శ్రీవారిని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి దర్శించుకుని మీడియాతో మాట్లాడుతూ తిరుమల అతి పవిత్రమైన పుణ్యక్షేత్రమని హిందువులు నిత్యం ఆరాధించి స్వామివారి కరుణాకటాక్షాల కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ సమాజమంతా కూడా ఆరాధిస్తోందని అటువంటి పుణ్యక్షేత్రంలో ఇవాళ ఆ దేవదేవుని దర్శించి జరగబోయే బ్రహ్మోత్సవాలని దిగ్విజయంగా జరిగేలా స్వామివారు ఆశీర్వదించాలని కోరుకున్నానని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలతో స్వామివారికి సమర్పించుకోవడానికి అనుమతిని ప్రసాదించమని స్వామి వారిని వేడుకొని అక్టోబర్ 4వ తారీఖున ప్రారంభం అయ్యేటటువంటి శ్రీవారి బ్రహ్మోత్సవాలకి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించు సాంప్రదాయబద్ధమైన, ఆగమ శాస్త్ర ప్రకారం పవిత్రమైనటువంటి కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 4వ తారీఖు నుంచి 12వ తారీకు వరకు జరిగేటటువంటి బ్రహ్మోత్సవాలకు లక్షలాదిగా వచ్చేటటువంటి భక్తులకు అన్ని సౌకర్యాలతో పాటు దేవదేవుని యొక్క దర్శన భాగ్యం ఆయన ఆశీస్సులు అందరికీ కలిగే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి సుఖసంతోషాలని, సౌభాగ్యాలను ప్రతి కుటుంబంలో ఉండే విధంగా దీవించమని స్వామి వారిని ప్రార్థించుకొని ఈ యొక్క బ్రహ్మోత్సవాల కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా అధికారులతో సమీక్షించి జరుగుతున్నటువంటి ఏర్పాట్లని పర్యవేక్షించి ఇంకా ఏమైనా చేయాల్సి ఉన్నాయ అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిగా పరిశీలనకు రావడం జరిగిందని అలాగే స్వామివారి దర్శనం, అధికారులతో సమీక్ష పూర్తయిందని స్వామి వారి యొక్క ఆశీస్సులు సంపూర్ణంగా హైందవ సమాజం (తరువాయి 4లో...)




# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం శ్రద్ధ









ఇన్సూరెన్స్ కార్యక్రమం కూడా అమలు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఒంగోలు నగర కార్పొరేషన్ లో 900 మంది విధులు నిర్వర్తించడం జరుగుచున్నారని, వీరంతా భాధ్యతతో పనిచేసి ఒంగోలు నగర ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించేలా కృషి చేయాలని ఈ సంధర్భంగా సూచించారు. వైద్య శిబిరాలను పారిశుద్ధ కార్మికులు వినియోగించు కోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ సీఈఓ డా. నితిన్ మాట్లాడుతూ, ఈ రోజు నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరంలో మహిళలకు ప్రత్యేకంగా గైనకాలజిస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే జనరల్ మెడిసిన్, ఆర్థో, డెర్మటాలజీ తదితర స్పెషలిస్ట్ వైద్యులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఈ వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు కార్పోరేషన్ ఉప మేయర్ వేమూరి బుజ్జి, ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వేంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. సురేశ్ కుమార్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, పురపాలక శాఖ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా జరగాలి

మీద ఉండేలా ప్రగాఢమైన విశ్వాసంతో దేవదేవుని ఇవాళ దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి , మంత్రివర్గ సభ్యులు అధికారులతో సమీక్ష చేసిన తర్వాత ఈ తిరుమల ఆలయం యొక్క ఎగ్జిక్యూటివ్ అధికారి అయిన శ్యామల రావు, అలాగే అదనపు ఎగ్జిక్యూటివ్ అధికారి వెంకయ్య చౌదరి, ఇతర అధికారులతో మాట్లాడి ఉన్న నివేదికలను ఆధారం చేసుకుని ముఖ్యమంత్రి గారు ఇప్పటికే సిట్ ను తిరుమల లడ్డు అంశంపై వేయడం జరిగిందని తెలిపారు. ఎక్కడ ఏం జరిగిందన్న విషయం సిట్ ఇచ్చిన నివేదికలో బయటపడుతుందని తెలిపారు. రాబోవు బ్రహ్మోత్స వాలపై దృష్టి పెట్టి, పవిత్రమైన ఆలోచనతో ఆగమ పండితుల యొక్క నివేదికలతో, వారి సూచనల తోటి తిరిగి శాంతిని చేకూర్చే హెూమాలను నిర్వహించి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తున్నామని తెలిపారు. స్వామి వారి యొక్క అన్న ప్రసాదం దగ్గర నుంచి లడ్డు ప్రసాదాలు ఇతర ప్రసాదాలు నైవేద్యంగా ఇచ్చేటటువంటి అన్ని ప్రసాదాలు కూడా స్వచ్ఛతతో ఉండాలని ఏ ఒక్కటి తేడా జరిగినా ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి వర్యులు తెలిపారన్నారు. అదేవిధంగా అధికార యంత్రాంగం ఆ దిశలో పనిచేయాలని సూచించారు. ఎలాంటి అపవిత్ర కార్యక్రమం తిరుమలలో జరగనివ్వమని ఒక వేళ జరిగితే ఉపేక్షించేది లేదని అన్నారు.

## జిల్లాకు వరించిన మూడు ఛైర్మన్ పదవులు

మంత్రి లోకేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే క్రమంలో జిల్లాలో బిజెపి అధికార ప్రతినిధిగా ఉన్న లంకా దినకర్‌కు రాష్ట్ర 20 పాయింట్ ఫార్ముల కార్పొరేషన్ ఛైర్మన్ పదవి వరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పదవి రావడానికి కృషి చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా యర్రగొండపాలెం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ పాకనాటి గౌతమ్‌రాజ్ కు ఆంధ్రప్రదేశ్ టూరిజంశాఖ బోర్డు డైరక్టర్‌గా ఎంపిక చేశారు. ఆయనను డైరక్టర్‌గా ఎంపిక చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## చంద్రబాబు చెప్పాడు గోరంట్ల చేశాడు

### ఇద్దరు విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్న గోరంట్ల



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)**

అధైర్య పడొద్దు మీ ఇద్దరి బిడ్డల భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా ఉంటుంది, శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మీ ఇద్దరి బిడ్డల చదువుల బాధ్యతను తీసుకుంటాడంటూ ప్రకాశం జిల్లా మద్దిరాలపాడు గ్రామంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో నిండు సభలో నిరుపేద తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చాడు. మాట ఇచ్చినదే తడవుగా నిరుపేద తల్లిదండ్రులు ఖాజావలి, బీబీ సారల ఇద్దరు పిల్లలలో ఒకరైన పఠాన్ రజియ్యాను శ్రీ హర్షిణి జూనియర్ కళాశాలలో సోమవారం ఇంటర్మీడియట్ చేర్పించడం జరిగింది. ఇంటర్మీడియట్ రెండేళ్లు హాస్టల్ తో కూడిన విద్యను పూర్తి ఉచితంగా అందిస్తున్నట్లు వారి తల్లిదండ్రులు తెలిపారు. మరొక బాబును మార్టూరులోని శ్రీ హర్షిణి స్కూల్లో పదో తరగతికి చేర్పించబోతున్నామని బాబుకు కూడా పూర్తి ఉచితంగా విద్యను అందిస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, శ్రీ హర్షిణి విద్యా సంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## నారా లోకేష్‌ను కలిసిన బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 24)**

విజయవాడలోని మంత్రి నారా లోకేష్ నివాసం నందు భారతీయ జనతా పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మంత్రి నారా లోకేష్‌ను కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పి.వి.కృష్ణారావు మాట్లాడుతూ మార్కాపురం మెడికల్ కాలేజీ త్వరితగతిన పూర్తి చేయాలని, అదేవిధంగా పశ్చిమ ప్రకాశానికి వెన్నుముకైన వెలుగొండ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి తాగునీటికి సాగునీటికి ఇబ్బంది లేకుండా చేయాలని, మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించాలని నారా లోకేష్ ను కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి వెలుగొండ ప్రాజెక్ట్ మెడికల్ కాలేజీని త్వరలోనే పనులు పూర్తి చేసి అందిస్తామని, జిల్లా విషయమైతే హామీలో భాగమే కాబట్టి మార్కాపురం జిల్లా కేంద్రంగా త్వరలోనే ప్రకటిస్తామని నారా లోకేష్ తెలిపారని కృష్ణారావు అన్నారు. పశ్చిమ ప్రాంతంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.

## బీసీల పక్షపాతి చంద్రబాబు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)**

బీసీల కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని జిల్లా టీడీపీ యువ నాయకులు బత్తుల వెంకటేష్ యాదవ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం విడుదల చేసిన నామినేటెడ్ పదవుల్లో బీసీలకు పెద్దపీట వేశారని ఆయన అన్నారు. బీసీల కోసం గత ఐదేళ్లుగా నిరంతరం శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ యాదవ్ కు ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా ఇవ్వడం మా అందరికి చాలా ఆనందదాయకమన్నారు. అలాగే కష్టపడే ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తారని ఈ పదవులు చూస్తుంటే అర్థమవుతుందన్నారు. రాష్ట్ర నామినేట్ కార్పొరేషన్ పోస్టుల్లో 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు స్థానం కల్పించడం దేశంలో ఏ నాయకుడు చేయలేదని కొనియాడారు. చంద్రబాబు ఒక విజినరీ లీడర్ అని అనిపించుకున్నారన్నారు. అంతేగాక ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసం నిరంతరం పోరాడి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన నూకసాని బాలాజీ కృషి మరువలేనిదన్నారు. ప్రతి కార్యకర్తకు భరోసానిస్తూ నేనున్నానన్న ధైర్యం నింపిన వ్యక్తి నూకసాని బాలాజీ అన్నారు. ఆయన కృషి వల్లనే ఈ రోజు జిల్లాలో ఏడుకు ఆరు సీట్లు కైవసం చేసుకున్నామన్నారు. అలాంటి వ్యక్తికి ఈ పదవి రావడం తమకు చాలా ఆనందకరంగా సంతోషాన్ని చేకూర్చినట్లయిందన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు బాలాజీ పై నమ్మకం ఉంచి మహత్తరమైన బాధ్యతను అప్పగించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి అలాగే రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్ల శ్రీనివాసరావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## అట్టహాసంగా ప్రారంభమైన ఎస్‌జిఎఫ్‌ఐ నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 24)**

స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నందు మంగళవారం ఎస్‌జిఎఫ్‌ఐ నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు, సెలక్షన్స్ అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు రాందాస్ నాయక్, శ్రీనివాసులు, పాఠశాల ఇన్‌చార్జి ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఎస్జీఎఫ్ఐ సమన్వయకర్త ఎం జాహ్నవి ప్రియ పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసిక శారీరక వికాసానికి ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు. క్రీడలలో పాల్గొనడం వలన సమాజంలో ఇతరులతో పెద్దలతో ఎలా మెలగాలో సమాజం పట్ల ఎలా నడుచుకోవాలో వివిధ వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలో అన్ని విధాలుగా పరిపూర్ణ వ్యక్తిత్వం గల వ్యక్తిగా అభివృద్ధి చెందగలరు. మొదటి రోజైన మంగళవారం నాడు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల నుంచి దాదాపుగా 500 మంది విద్యార్థి విద్యార్థిను పాల్గొన్నారు. మొదటిరోజు విద్యార్థిని విద్యార్థులకు అండర్ 14, అండర్ 17 వయస్సు గల విద్యార్థిని విద్యార్థులకు అథ్లెటిక్స్, బ్యాట్మెంటన్, యోగ, చెస్ నందు పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించి వారిని జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని నియోజకవర్గం ఎస్జీఎఫ్ఐ కార్యదర్శి జాహ్నవి ప్రియ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల నుంచి అథ్లెటిక్స్ ఐజ నందు అండర్ 17 విభాగంలో ద్వితీయ బహుమతి అభి 9వ తరగతి, 100 మీటర్ల పరుగు పందెం నందు అండర్ 14 విభాగంలో వి మహేష్ మొదటి బహుమతి, అండర్ 14 విభాగంలో 100 ఇంటూ 4 విభాగంలో మొదటి బహుమతి, అండర్ 17 చెస్ నందు ఎస్ కౌశిక్ ద్వితీయ బహుమతులు సాధించారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత



**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 24)**

పామూరు మండలంలోని జాతీయ రహదారిపై మరమ్మతుల కారణంగా బుధవారం బొట్లగూడూరు ఇన్నిమెర్ల నుచ్చుపొద కోడిగుడ్లపాడు పంచాయతీలో అలాగే తిరగలదిన్నె పోతవరం జంగాలపల్లి లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏడిఈ తోట శ్రీకాంత్ తెలిపారు

# గుండ్లకమ్మను మరచిన గత ప్రభుత్వం







పూర్తి స్థాయిలో రైతుల పంట కొనుగోలుకు అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటు రిపేరు పనులను స్థానిక రైతు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై మాట్లాడిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత సాగు నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టుల వారీగా నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా జిల్లాలోని గుండ్లకమ్మ గేటు కొట్టుకుపోయినా నాటి వైసీపీ పాలకులు చోద్యం చూస్తూండిపోయారని మండిపడ్డారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుండ్లకమ్మ ప్రాజెక్టుకు రూ. 8 కోట్ల నిధులు కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఈ మొత్తంతో ప్రస్తుతం ప్రాజెక్టు గేట్లు మరమ్మత్తులు చేపడుతున్నామని ఆయన వివరించారు. వైసీపీ నాయకులు గడిచిన మూడేళ్ల నుంచి గుండ్లకమ్మలో చుక్క నీరు కూడా నిలబెట్ట లేకపోయారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 1.75 టీఎంసీలు నీళ్లు నిలబెట్టగలిగాం అని వెల్లడించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు కింద ఉన్న కాల్వల పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనులపై గొట్టిపాటి రవి కుమార్, సంబంధిత శాఖ మంత్రి రామానాయుడుతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి రామానాయుడు త్వరలోనే గుండ్లకమ్మ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పొగాకు బ్లేడ్లను పరిశీలించారు. లో గ్రేడ్ పోగాకును కూడా వెనక్కి పంపకుండా మొత్తం కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించారు. సాధ్యమైనంత వరకు పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి సూచించారు.

## ఇది రైతు ప్రభుత్వం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 24)**

పొలం పిలుస్తుంది "కార్యక్రమంలో భాగంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం మండలంలోని నాయుడు పల్లి గ్రామంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంటలను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రతి ఎకరాకు రైతులు ఈ - క్రాప్ నమోదు చేయించుకోవాలని ఈ నెల చివరి వరకు టైం ఉన్నదని ప్రతి రైతు దాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ప్రతి రైతు వ్యవసాయ శాఖ చేసే భూసార పరీక్షలు చేయించుకోవాలని, వ్యవసాయ శాఖ అందించే నాణమైన విత్తనాలను వాడాలని, వ్యవసాయ అధికారులు సూచించిరన మందులను వాడాల ని సూచించారు. ఈ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పారదర్శకతతో రైతులకు మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, తెలుగుదేశం నాయకులు, నాయుడుపల్లి గ్రామ తెలుగుదేశం నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# గ్రామ, వార్డు సచివాలయ మహిళా పోలీసులకు పారదర్శకంగా బదిలీ ప్రక్రియ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 24)

కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా వారు కోరుకున్న చోటుకే పోస్టింగ్స్ రావడంతో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌కు మహిళా పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు. నేర నియంత్రణ, మహిళలు, పిల్లలు, వృద్ధుల భద్రతలో తమ వంతు కృషి చేయాలని ఎస్పీ సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలను అనుసరించి ప్రకాశం జిల్లా గ్రామ, వార్డ్ సచివాలయాల మహిళా పోలీసులకు మంగళవారం జిల్లా పోలీస్ కల్యాణ మండపంలో జిల్లా ఎస్పీ కౌన్సెలింగ్ ద్వారా బదిలీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. దివ్యాంగులు, మ్యూచువల్ అంగీకారం, స్పౌజ్, వైద్యపరమైన సమస్యలు, ఇతర కేటగిరిల్లో బదిలీకు వచ్చిన దరఖాస్తులపై 51 మహిళా పోలీసులకు ఎస్పీ కౌన్సిలింగ్ పక్రియ ముందుగా వివరించి, వారి వారి నేటివ్ ప్లేస్‌లో కాకుండా ఇతర సచివాలయాల్లో ఉన్న ఖాళీలను ప్రొజెక్టర్ పై ప్రదర్శింపజేసి ర్యాంక్, ఖాళీల ప్రకారం వారు కోరుకున్న చోటుకి బదిలీ చేయడం జరిగింది. వారిలో కొంత మంది యధావిధి స్థానాల్లో కొనసాగడానికి అంగీకారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామ, వార్డ్

ఎస్పీ ఏఆర్ దామోదర్





సచివాలయాల పరిధిలో నేర నియంత్రణ, మహిళలు, పిల్లలు, వృద్ధుల భద్రతలో తమ వంతు కృషి చెయ్యాలని, వారి పరిధిలో చట్ట వ్యతిరేక,



అసాంఘిక కార్యక్రమాలు, శాంతి భద్రతల సమస్యలు, బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్ మొదలైన వాటిపై నిఘాపెట్టి సమాచారం ఎప్పటికప్పుడు పై అధికారులకు తెలియపరచాలని, స్కూల్స్, కళాశాల విద్యార్థినిలకు గుడ్ టచ్ , బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గంజాయి లాంటి డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి, ప్రజలకు ఫేక్ లోన్ యాప్స్, ఇన్వెస్ట్ మెంట్ లోన్ ఫ్రాడ్స్, ఓటీపీ మోసాలు, ఇతర సైబర్ నేరాలపై గురించి అవగాహన కల్పించాలని, పోలీసులకు వారి వంతు సహాయ, సహకారాలు అందిచాలని సూచించారు. విధి నిర్వహణలో శాఖాపరమైన సహకారం అందించడానికి తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని, ఈ నెల 28న ఉచిత మెడికల్ క్యాంపు కార్యక్రమాన్ని మహిళా పోలీసులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఎఓ యం సులోచన, ఎఓ ఉష్మాన్ భాషా, ఏ సూపరింటెండెంట్ డి శైలజ, ఎఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, డిపిఓ సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీవీఆర్ చౌదరికి ఘన నివాళి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)

గత 14వ తేదీన మరణించిన పీవీఆర్ చౌదరికి మంగళవారం పట్టణ ముట్టా కార్మికులు ఘనంగా నివాళులర్పించారు. సంతాపసభలో పాల్గొనేందుకు కార్మికులందరూ 9 నుండి 11 గంటల వరకు పని నిలిపివేశారు. ఈసభకు ఏఐటీయూసీ రాష్ట్రాధ్యక్షులు రవీంద్రనాథ, డిప్యూటీ జనరలసెక్రటరీ వెంకటసుబ్బయ్య, హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి అంజిబాబు, హాజరయ్యారు. రాష్ట్రా ఉపాధ్యక్షులు సుభాన్ నాయుడు అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ సీనియర్ నాయకులు సర్దార్, సిపిఐ సీనియర్ నాయకులు ప్రకాశరావు, ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షులు కే. అంజయ్య , డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సుబ్బారావు, ముట్టా సంఘనాయకులు బి సుబ్బారావు, కార్యదర్శి వెంకటేశ్వర్లు చౌదరి సేవలను కొనియాడారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిగా, నగర సిపిఐ కార్యదర్శిగా ప్రజల సమస్యలపై, కార్మిక సమస్యలపై నిరంతరం కృషిచేశారన్నారు. అలుపెరుగని ఆ కమ్యూనిస్ట్ యోధుని మరణం ఏఐటీయూసీ, సిపిఐలకే గాక, పట్టణ పేదలకు కూడా తీరని లోటు అని కొనియాడారు.

## నేటి నుండి వెంకటగిరి పోలేరమ్మ జాతర

### జాతరకు భారీ బందోబస్తు

### అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం

### జిల్లా కలెక్టర్ వెంకటేష్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 24)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వెంకటగిరిలో బుధవారం నుండి జరగనున్న పోలేరమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నెల్లూరు జిల్లా కలెక్టర్ వెంకటేష్ తెలిపారు. ఆయన మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎలాంటి అవకతవక లేకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ పోలేరమ్మ జాతరకి ఒక్క వెంకటగిరి నుంచే గాక రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి లక్షలాదిమంది భక్తులు హాజరవుతారు.. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందు జాగ్రత్త చర్యగా అనేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కురుగొండ్ల. రామకృష్ణ, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఇప్పటికే ఈ జాతరపై ప్రత్యేక దృశ్య సాధించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. పట్టణంలో మంగళవారం నుండి మద్యం దుకాణాలను మూసివేశారు. భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.


## విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం ప్రమాదంలో ఉందని, విద్యారంగం పరిరక్షణకు రాబోయే కాలంలో ఉమ్మడి ఉద్యమం అవసరమని ఆర్ యస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి పరుచూరి అవినాష్ అన్నారు.ఆర్ యస్ యు ప్రకాశం జిల్లా కమిటీ సమావేశం స్థానిక జిల్లా ఆఫీసులో నిర్వహించారు.ఈ సమావేశానికి ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరుచూరి అవినాష్ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు.జిల్లా కార్యదర్శిగా మార్క్, నగర అధ్యక్షుడుగా ఎమ్.యశ్వంత్ , నగర ఉపాధ్యక్షుడుగా షేక్.అబ్దుల్, నగర కార్యదర్శిగా కే.నవీన్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల విద్యలో అనేక మార్పులు వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు చదువు దూరం అయ్యే అవకాశం ఉందనీ అన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న పాఠశాలలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అనేక విభజన హామీల సాధన కోసం ఒంగోలు వేదికగా అనేక ఉద్యమాలు చేస్తామని వాళ్ళు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బి.సాయి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆయ్యపురాజుపాలెంకు రానున్న మంత్రి డాక్టర్ స్వామి



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, సెప్టెంబర్ 24)

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి బుధవారం మధ్యాహ్నం 2గంటలకు మర్రిపూడి మండలంలోని అయ్యపురాజుపాలెంలో జరిగే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఇన్చార్జి ఎంపీడీవో తెలిపారు. 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. నేడు అయ్యపురాజుపాలెంలో జరిగే కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## మార్క్ ఫెడ్ డైరెక్టర్‌గా పరసారత్నం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 24)



మాజీమంత్రి, సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే పరసారత్నానికి ఆంధ్ర ప్రదేశ్ మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలుగుదేశం, ఎన్డీఏ కూటమి ఏర్పడి 100 రోజులు కావస్తుండడంతో మంగళవారం రాష్ట్రంలోని ప్రధానమైన 20 కార్పోరేషన్ చైర్మన్ లను, వాటి డైరెక్టర్ లను నియమించింది. అందులో భాగంగా మాజీ మంత్రి. సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు పరస. వెంకటరత్నకు డైరెక్టర్ పదవి దక్కింది. జిల్లాలో మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్‌కి వోక్స్ బోర్డ్ చైర్మన్గా ఆయన క్యాబినెట్ హోదాను మూడు సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగుతారు. మరో ప్రముఖ న్యాయవాది, జనసేన నాయకుడికి మరొక కార్పొరేషన్ పదవి దక్కింది. దీంతో తెలుగుదేశం నాయకులు తమ నాయకులకు పదవులు తగ్గడంతో సంబరాలు చేసుకుంటున్నారు.

## అండర్14, 17 బాల, బాలికల ఉమ్మడి జిల్లా స్థాయి సెలెక్షన్స్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)

ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలోని అన్ని మేనేజ్మెంట్ల పాఠశాలలకు చెందిన అండర్14, 17 సంవత్సరాల (బాల , బాలికల) ఉమ్మడి జిల్లా స్థాయి యస్.జీ.యఫ్ హ్యాండ్ బాల్ సెలెక్షన్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సింగరాయకొండ నందు ఈ నెల 28వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు పాఠశాల క్రీడా సమాఖ్య ప్రకాశం జిల్లా కార్యదర్శి కె వనజ ప్రకటనలో తెలిపారు. టేబుల్ టెన్నిస్ సెలెక్షన్స్ హైదరీ క్లబ్ ,హెడ్ పోస్ట్ ఆఫీస్ దగ్గర ఒంగోలు నందు ఈ నెల 28వ తేదీ శనివారం మధ్యాహ్నం 2 గంటలకు గంటలకు నిర్వహిస్తారన్నారు. ఉమ్మడి జిల్లాల పరిధిలోని పీఈటీ, పీడీలు ఆసక్తి కలిగిన విద్యార్థులతో ఆన్లైన్ ఎంట్రీ చేసుకుని, మాన్యువల్ ఎంట్రీ ఫార్మ్ తో వచ్చి సెలెక్షన్స్ లో పాల్గొనాలని కోరారు. 17 సంవత్సరముల కేటగిరీ లో పాల్గొనే ఇంటర్మీడియట్ విద్యార్థులు పదో తరగతి మార్కుల లిస్టు, ఆధార్ కార్డు, జ్ఞానభూమి చైల్డ్ ఐడి నెంబరు, సంబంధిత ప్రిన్సిపల్ ధ్రువీకరణముతో నిర్వాహకులకు సమర్పించి పాల్గొనవచ్చన్నారు. వివరాలకు జంషెర్ అబ్దుల్ పీడీ (హ్యాండ్ బాల్) 918096584584, హాజీర బేగం పీడీ (టేబుల్ టెన్నిస్) 7730883236లను సంప్రదించాలని కోరారు.

## చాగల్లులో పోషణ మహోత్సవ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 24)

మండల పరిధిలోని చాగల్లు పంచాయతీ నందు మంగళవారం సిడిపిఓ అరుణ సూచనల మేరకు సూపర్వైజర్ ఎ. విజయలక్ష్మి పోషణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణులుచ, బాలింతలు అంగన్వాడీలో ఇచ్చిన పౌష్టికాహారం కచ్చితంగా తీసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి తల్లికి రక్తహీనత రాకుండా ఉండాలంటే చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాలని ప్రతి ఒక్కరు వెయ్యి రోజుల ఆవశ్యకతను తెలిసి ఉండాలని , పరిసరాల శుభ్రతను కచ్చితంగా పాటించాలని వివరించారు. మనం రోజు తీసుకున్న ఆహారంలో జండా రంగులు అనగా నారంజ బొప్పాయి, క్యారెట్, పాలు, గుడ్లు ఆకుకూరలు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచి లతా చంద్రశేఖర్ హెడ్మాస్టర్ సుబ్బమ్మ టీచర్ అంజమ్మ లోకల్ నాయకులు శ్రీనివాసులు, బాలచంద్ర, సుపర్‌వైజర్ ఎం విజయలక్షి, ఆశ వర్కర్ నాగమణి, మాధవి, లలిత హెల్ప్ పర్స్న్, అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## కరేడు చిన్న పల్లెపాలెంలో పోషణ మహోత్సవ కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 24)



ఉలవపాడు మండల పరిధిలోని కరేడు గ్రామపంచాయతీ బట్టి సోమయ్యపాలెం, చిన్న పల్లిపాలెం నందు మంగళవారం సిడిపిఓ అరుణ సూచనల మేరకు సూపర్వైజర్ ఎం నాగలక్ష్మి పోషణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలు, అంగన్వాడీలో ఇచ్చిన పౌష్టికాహారం కచ్చితంగా తీసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి తల్లికి రక్తహీనత రాకుండా ఉండాలంటే చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాలని ప్రతి ఒక్కరు వెయ్యి రోజుల ఆవశ్యకతను తెలిసి ఉండాలన్నారు. పరిసరాల శుభ్రతను కచ్చితంగా పాటించాలని వివరించారు. మనం రోజు తీసుకున్న ఆహారంలో జండా రంగులు అనగా నారంజ బొప్పాయి, క్యారెట్, పాలు, గుడ్లు, ఆకుకూరలు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పోలమ్మ, రమాదేవి, తల్లులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం

### 100 రోజుల్లోనే ప్రజల చేత శభాష్ అనిపించుకున్న ప్రభుత్వం

### కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 24)

వంద రోజుల్లో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పురోగతిని వివరించేందుకు నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని, వలేటివారిపాలెం మండలం కలవళ్ళ గ్రామంలో మంగళవారం సాయంత్రం నిర్వహించగా.... కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ వంద రోజుల్లో అమలు చేసిన పథకాలను నాగేశ్వరరావు గారు వివరిస్తూ కరపత్రాలు పంచారు, గోడలకు స్టిక్కర్లు అతికించారు. సచివాలయం దగ్గర మొక్కలు నాటారు. గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యేకు అడుగడుగునా ఘనస్వాగతం లభించింది. ఆయనపై పూలు చల్లుతూ, మేళతాళాలతో అట్టహాసంగా గ్రామంలోకి తీసుకువెళ్లారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్దఎత్తున తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కార్యక్రమానికి తరలివచ్చారు. అనంతరం ప్రజావేదికపై ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఏడాదికి 250 రూపాయల చొప్పున పింఛన్ పెంచితే, కూటమి ప్రభుత్వం ఒకేసారి వెయ్యి పెంచిందని చెప్పారు. అన్న క్యాంటీన్లు పునః ప్రారంభం, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయడం, 16 వేలకు పైగా పోస్టులతో డీఎస్సీ ప్రకటించడం, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణ పరిమితిని 10 లక్షలకు పెంచడం లాంటి ఎన్నో కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేసి ప్రజల చేత శభాష్ అనిపించుకుంటున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్లు, రేషన్ కార్డులు ఇష్టం వచ్చినట్టుగా తీసేశారని, టిడిపి నేతల బిల్లులు నిలిపివేశారని, ఇంకా రెవిన్యూ పరంగా అనేక ఇబ్బందులు పెట్టారని ఎమ్మెల్యే ఇంటూరి గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వంలో ఎలాంటి కక్షపూరిత చర్యలు లేకుండా పాలన చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. అక్టోబర్ నుంచి కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా తయారైన రోడ్లను బాగు చేస్తున్నామని, నియోజకవర్గంలో త్వరలో 15 కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల పనులు మొదలు కాబోతున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. జగనన్న కాలనీలు వైసీపీ నేతల జేబులు నింపడానికి తప్ప పేదలకు పనికి రాలేదని ఎమ్మెల్యే విమర్శించారు. మట్టి తోలకం, లెవెలింగ్ పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నారని అన్నారు. వాటికి భిన్నంగా తమ ప్రభుత్వంలో అవినీతి రహిత పాలన ఉంటుందని చెప్పారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా, కార్యక్రమం పోస్టర్ ను ప్రజావేదికపై ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వ్యవసాయం లాభసాటిగా మార్చుకునే విధంగా, వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తూ, ఆధునిక పరికరాలపై అవగాహన పెంచుకోవాలని నాగేశ్వరరావు కోరారు. రైతులందరూ ఈ క్రాప్ తప్పని సరిగా నమోదు చేసుకోవాలని, కౌలు రైతు గుర్తింపు కార్డులు పొందాలని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. ప్రజలను పదేపదే ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దని, అర్జీలు పెండింగ్ లో ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో శేషుబాబు, ఎమ్మార్వో ఎస్.కె అబ్దుల్ హమీద్, వ్యవసాయ శాఖ ఏడిఏ పి.అనసూర్య, ఏవో హేమంత్ భరత్ కుమార్, విద్యుత్ శాఖ టి.మధుబాబు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ శిరీష, మండల ఏపీఓ ఉమామహేశ్వరరావు, పశువైద్యాధికారి పి.వంశీ, హౌసింగ్ ఏఈ జె.వెంకట శ్రీనాథ్, మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామపార్టీ అధ్యక్షుడు స్వర్ణ చిన నాంచారయ్య, ఉపసర్పంచ్ జడ అనిల్, టిడిపి నేతలు మోదేపల్లి లక్ష్మీనారాయణ, మోదేపల్లి నారాయణ, మోదేపల్లి వెంకట నరసింహం, , మన్నం అయ్యపనాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ఘట్టమనేని లక్ష్మీనరసింహం, మండల ప్రధాన కార్యదర్శి గురజాల బెంజిమెన్, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎంకు మద్దతుగా మార్కాపురం జనసేన నాయకుల దీక్ష











(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 24)

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు మార్కాపురం జనసేన నాయకుల దీక్ష చేపట్టారు. కోట్లాది మంది కలియుగ ప్రత్యక్ష దైవంగా భావించే తిరుమల శ్రీవారి దేవస్థానంలో మహా ప్రసాదం లడ్డూ తయారీలో గత వైసీపీ ప్రభుత్వం జంతు కొవ్వు, చేప నూనె, కల్తీ నెయ్యి కలపడంకు నిరసనగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణం నందు శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాలలో జనసేన నాయకులు దీక్షా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్, సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు ఆవుల వెంకట్, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన వీర మహిళలు పిన్నెబోయిన లక్ష్మి రాజ్యం, పూజా లక్ష్మి, బొందిలి బాలమ్మ, జనసేన నాయకులు దుగ్గి రామిరెడ్డి, ఐతా సుబ్బిశెట్టి, కేసీ.ప్రసాద్, బెల్లంకొండ రామకృష్ణ, మట్టం శ్రీనివాసులు, పిచ్చయ్య, శివ సింగ్, ఫణి, అనిల్ సింగ్, చలపతి, శ్రీనివాసులు, శివ క్రిష్ణ, రాంబాబు, ఆంజనేయులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా అబ్దుల్ అజీజ్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 24)

మాజీ నగర మేయర్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు అజీ[రాష్ట్ర] వక్స్ బోర్డ్ చైర్మన్గా నియమిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా. చంద్రబాబు నాయుడు మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. తెలుగుదేశం పార్టీ, ఎన్డీఏ కూటమి ఏర్పడి వంద రోజులు కావడంతో తొలుత రాష్ట్రంలో 20 నామినేటెడ్ పోస్టులు భర్తీ చేశారు. అందులో భాగంగా కీలకమైన వక్స్ బోర్డ్ చైర్మన్ మాజీ మేయర్ అబ్దుల్. అజీజ్ కి దక్కింది. జరిగిన ఎన్నికల్లో ఆయన నెల్లూరు రూరల్ సీటును త్యాగం చేశారు. ఫలితంగా జిల్లాలో అందరూ అనుకున్నట్టే ఆయనకు ఏదో ఒక కీలకమైన పదవి అప్పజెప్తారని అందరూ ఊహించారు. దానిలో భాగంగానే మాజీ మేయర్ అబ్దుల్. అజీజ్ కు ఈ పదవి దక్కింది. మరొక నాయకుడు వేణుములపాటి. అజయ్ కుమార్ కు ఏపీ టి ఐ డి సి ఓ చైర్మన్గా నియమించారు. తొలి జాబితాలు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు ఈ రెండు పదవులు దక్కడంతో తెలుగు తమ్ముళ్లు ఆనందాలకు హద్దు లేకుండా పోయింది.

## పివిఆర్ బాలికల పాఠశాల హెడ్ మాస్టర్‌కి షోకాజ్ నోటీస్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)

ఇటీవల పివిఆర్ బాలికల పాఠశాల లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుని జ్యోస్న దేవిని పిల్లలను దూషిస్తూ, వేధిస్తూన్నారనే ఆరోపణ పై కలెక్టర్ ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలడంతో ఆమెని సస్పెండ్ చేశారు. ఈ రోజు కొంతమంది పాఠశాల కి చెందిన విద్యార్థులు పిఇటి మేడమ్ కి మద్దతు గా కలెక్టర్ ని కలవడం కోసం వెళ్లారు. పాఠశాల జరిగే వేళలలో విద్యార్థులు పాఠశాల లో ఉండకుండా అలా రావడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల హెచ్ఎంకి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. దీనిపై వివరణ కోసం షణ్ముఖ వెలుగు విలేఖరి హెచ్.ఎం కలవగా హెచ్ ఎం ప్రసన్న లక్ష్మీ మాట్లాడుతూ కలెక్టర్ని కలవడం కోసం వెళ్లిన విద్యార్థులు ఏ ఒక్కరూ మంగళవారం పాఠశాలకి హాజరు కాలేదని, పాఠశాల జరిగే సమయంలో ఏ విద్యార్థి బయటకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని, ఈ రోజు జరిగిన విషయం పాఠశాల ప్రాంగణంలో జరగలేదన్నారు. ఈ విషయలో తమకు ఏ మాత్రం సంబంధం లేదని పేర్కొన్నారు. తమ ప్రమేయం లేకుండానే ఈ విషయం జరగడం పట్ల ఆమె విచారం వ్యక్తం చేశారు.

## కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 'స్వచ్ఛతా హి సేవ '



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, సెప్టెంబర్ 24)

స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో మంగళవారం రోజున కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మానవజాతి మునుగుడుకు పెనుముప్పుగా పరిమణించిన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్లాస్టిక్ వలన కలిగే అనర్ధాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ గారు పాల్గొని మాట్లాడుతూ కాలేజీ ఆవరణలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. అలానే కాలేదు నుండి దగ్గర ఉన్న ప్రాంతాలలో దేవరాజు గట్టు పంచాయితీ, పెద్దారవీడు పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్లాస్టిక్ వస్తువులు సేకరించి, దగ్గర్లోని పంచాయతీ కార్యాలయానికి అప్పచెప్పామని, స్వచ్ఛ క్లాస్ రూమ్, కాలేజీ క్యాంపస్, గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దటం, అలానే ప్రజల్లో ప్లాస్టిక్ వినియోగం గురించి అవగాహన కల్పించడం చేసామని తెలిపారు. కాలేజీ నుండి పెద్దారవీడు గ్రామపంచాయతీ వరకు ర్యాలీ నిర్వహించి ప్రజల్లో స్వచ్ఛతాహి సేవ గురించి వివరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి, ఏ అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మరణించిన విఆర్ఓకు బదిలీ ఉత్తర్వులు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 24)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో నెల్లూరు పాలెం సచివాలయం వీఆర్వోగా పనిచేస్తున్న సిహెచ్. నరసింహారెడ్డి ఇటీవల మరణించారు. కాగా గత రాత్రి జిల్లాలోని గ్రామ రెవెన్యూ అధికారులను బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో మరణించిన నర్సింహారెడ్డికి ఆత్మకూరు మండలం రామస్వామి పల్లె కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే మరణించిన విఆర్ఓ కు బదిలీ ఉత్తర్వులు ఏమిటని వీఆర్వో లే విస్తృత పోయారు. అంటే ఈయన మరణ వార్త జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందకపోవటమే ఈ విధంగా జరిగిందని వీఆర్వోలు అంటున్నారు.

## వ్యవసాయం లాభసాటిగా ఉండాలి

### పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 24)

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చేందుకు ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని తర్లుపాడు మండలంలోని తాడి వారిపల్లి, మీర్జాపేట గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి టి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు వరి పొలంలో సందర్శించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వరి పంటలో జింకు లోపం, ఆకు ముడత గుర్తించడం జరిగినది. జింక్ నివారణకు 2 గ్రాముల చిలేటెడ్ జింక్ సల్ఫేట్ ను లీటర్ నీటికి కలిపి ఐదు రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారి చేయాలి. అలానే ఆకుముడత నివారణకు కార్టాఫ్ హైడ్రా క్లోరైడ్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. లేదా ఇండోక్స్ కార్బ్100 ఎంఎల్, అక్టారా 80 ఎంజీ ఎకరాకు పిచికారి చేసి నివారించుకోవచ్చని సూచించారు. అనంతరంవెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డి విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ కింద గడ్డిజొన్న విత్తనాలు పంపిణీ చేశారు. అలానే వర్షాకాలంలో పశువులకు వచ్చే వ్యాధులు మొదలగు గాలికుంటు, గొంతువాపు టీకాలు, సన్నజీవు లకు పారుడు రోగం మరియు మూతిపుండ్లకు ( నీలి నాలుక వ్యాధి) టీకాలు వెయ్యడం జరిగింది తెలిపారు. కార్యక్రమంలో ఎం.నందన, వి.పాండు రంగస్వామి రెడ్డి టిఏ, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, డి.పెద్ద మీరయ్య, సర్పంచ్, గ్రామ పెద్దలు జి నరసింహులు, పీవీ రమణారెడ్డి, జి తిరుపతిరెడ్డి, జి.కృష్ణారెడ్డి, ఎస్.కోటిరెడ్డి, కె, నారాయణరెడ్డి, దాసు, విఏఏ ఎస్ దేవేంద్ర గౌడ్, సావిత్రి, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మన ఇల్లు మన గౌరవంపై సమీక్ష సమావేశం

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, సెప్టెంబర్ 24)

తిరుపతి జిల్లా తడ మండలం మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం మన ఇల్లు మన గౌరవం హౌసింగ్ స్కీం పై తహసీల్దార్, ఎంపీడీవో సమీక్ష సమావేశం నిర్వహించారు. తడ మండలంలో ఉన్న అన్ని పంచాయతీలలో ఒక పేదవాడికి హౌసింగ్ ద్వారా ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు కావాలని పేదవాడు పేర్లను సర్వే చేసి మంజూరు చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, లేఔట్ ఇన్చార్జి లు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ఇది మంచి ప్రభుత్వం

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి









(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 24)


ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మార్కాపురం మండలంలోని పెద్ద నాగులవరం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం" కరపత్రాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అందించారు. అనంతరం మాట్లాడుతూ "ఇది మంచి ప్రభుత్వం" ఎందుకంటే.. ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ ప్రభుత్వం పెన్షన్ను తొలి నెలలోనే 4 వేల రూపాయలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికది అని గత ప్రభుత్వం 3000 రూపాయలు పెన్షన్ చేస్తానని చెప్పి ఐదు సంవత్సరాల కాలం అందుకు తీసుకుందని అందుకే తెలుగుదేశం ప్రభుత్వం మంచి ప్రభుత్వం అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుద్యోగ యువతకు అండగా మెగా డీఎస్సీ తో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం జరిగిందని అందుకే ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని అన్నారు. పేదలకు ఐదు రూపాయలకే ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ తిరిగి ప్రారంభించటం జరిగిందని అందుకే ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని అన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల విలువైన ఆస్తులకు భద్రత కల్పించారని అందుకే ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ప్రతినెల ఒకటో తేదీనే జీతాలు అందజేస్తూ వారి కళ్ళు ఆనందం చూస్తున్నామని అందుకే ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల తెలుగుదేశం నాయకులు, అధికారులు, గ్రామ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌తో పొగాకు బేళ్ళు రవాణా చేసే వారు జాగ్రత్తలు తీసుకోవాలి

### మోటార్ వాహనాల తనిఖీ అధికారి కిరణ్ ప్రభాకర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)

పొగాకు ఇతర కర్ర లోడు తో జాతీయ,రాష్ట్ర,స్థానిక రహదారుల పై ప్రయాణం చేసే వాహన చోదకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రమాదాలు జరగకుండా సహకరించాలని ఒంగోలు మోటార్ వాహనాల తనిఖీ అధికారి కిరణ్ ప్రభాకర్ హితవు చెప్పారు. మంగళవారం ఒంగోలు సమీపం లోని పేర్నమిట్ట వద్ద ఆయన వాహన చోదకులకు రోడ్డు ప్రమాదాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన అవగాహన కల్పిస్తూ ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల నుండి వ్యవసాయ ఉత్పత్తులు, పొగాకు బెళ్ళు తీసుకుని వచ్చేవారు రోడ్డు పై వచ్చే పోయే వాహన దారులకు, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ట్రక్ కి లోబడి లోడు తీసుకు రావాలని ప్రమాదాలకు దూరంగా ఉండాలని కోరారు. ప్రత్యేకించి రైతులు పొగాకు బెళ్ల తో లోడు తీసుకుని వచ్చేవారు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాణం విలువని తెలుసుకుని రాకపోకలు సాగించాలని కోరారు. రైతుల పట్ల సానుకూల దృక్పథం తో హితవు చెప్పడం జరుగుతుందని పరిమితికి మించి, ట్రక్ బయటికి పొగాకు బేళ్ళు వేసుకుని వచ్చి రాకపోకలకు ఆటంకం కలిగిస్తే చర్యలు ఉంటాయని ఆయన సున్నితంగా మందలించారు. ఈ సందర్భంగా రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## కల్లూరు కండ్రిగలో ఘనంగా ఇది మంచి ప్రభుత్వం ప్రచారం







(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, సెప్టెంబర్ 24)

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం 100 రోజులు తరువాత రాష్ట్రంలో ఏర్పడ్డ సంక్షోభంలోనూ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందని సూళ్లూరుపేట నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేగ ప్రసాద్ అన్నారు. దొరవవారిసత్రం మండల పరిధిలోని కల్లూరు కండ్రిగ గ్రామంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే విజయశ్రీ మరియు మండల అధ్యక్షులు వెమసాని శ్రీనివాసుల నాయుడు ఆదేశాల మేరకు కల్లూరు కండ్రిగ గ్రామం లో తెలుగుదేశం పార్టీ నాయకుడు దేగ ప్రసాద్, సచివాలయం అగ్రికల్చర్ అస్టెంట్ తులసి ఆధ్వర్యంలోప్రభుత్వ పథకాలకు సంబంధించిన పాంప్లెట్లు మరియు స్టిక్కర్లు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ స్టిక్కర్లను వారి గోడలకు అంటించి,తెలుగుదేశం ప్రభుత్వం 100 రోజుల టిడిపి పాలన గురించి ప్రతి ఒక్క కుటుంబానికి వివరిస్తూ ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పై కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఇది ప్రజల ప్రభుత్వం-మంచి ప్రభుత్వం

### సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 24)

ఇది ప్రజా ప్రభుత్వం అని, మంచి ప్రభుత్వమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై తొలిసారిగా పొదలకూరు మండలంలోని చాటగుట్ల గ్రామానికి విచ్చేశారు. ఆయనకు ఆ గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వ ఏర్పడి వంద రోజులు పూర్తయింది అన్నారు. తమ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు వంద రోజుల్లో పూర్తి చేశారన్నారు. ముఖ్యంగా మూడు వేల రూపాయల నుండి 4000 రూపాయలు పెన్షన్ పెంచిన ఘనత చంద్రబాబునాయుడు దే అన్నారు. ఆయన ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం నాలుగు వేలు పెంచి ప్రతి నెల ఒకటో తారీఖున, అదే రోజు ఏదైనా సెలవు దినం అయితే ముందుగానే సచివాలయం ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వంద రోజుల్లో చేసిన కార్యక్రమాల్లో ఆయన ఇంటింటికి వెళ్లి వివరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

## 100 స్థానంలో కొత్త నెంబర్

### ఈ మేరకు అన్ని పోలీస్ స్టేషన్లకు ఆదేశాలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 24)

ఇకపై అత్యవసర కేసుల విషయంపై పోలీసులకు సమాచారం ఇచ్చేందుకు డైల్ నెంబర్ 100 స్థానంలో కొత్త నెంబర్‌గా 112 ఏర్పాటు చేసినట్లు సమాచారం పంపించారు. గతంలో ఉన్న 100 నెంబర్‌ను తెలంగాణ ప్రభుత్వం కేటాయించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ఉత్తరంలో పేర్కొన్నారు. ఇకపై ఎవరైనా అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకి సమాచారం ఇవ్వాలంటే 112 నెంబరును వాడుకోవాల్సి ఉంటుంది.

# హత్య కేసులోని నిందితుడికి జీవిత ఖైదు, జరిమానా

## సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 24)

ఒంగోలులోని బాలాజీరావుపేటకు చెందిన ముప్పల వెంకట సుబ్బారావు (43) అనే వ్యక్తి మహిళలతో ఎక్కువగా సన్నిహితంగా ఉండే అలవాటుతో అతను గుంటూరు జిల్లా, నకరికల్లు మండలం, బాలాజీనగర్ తండాకు చెందిన ఆటోడ్రైవర్ రమావత్ యేసు నాయక్ (27) ను సంప్రదించి కాల్ గర్ల్స్ ను ఏర్పాటు చేసుకునేవాడు. ఆ క్రమంలో వారి ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. 2016 డిసెంబర్ 3 న వెంకట సుబ్బారావు చెందిన సెల్‌ఫోన్ దుకాణానికి యేసు నాయక్ వెళ్లగా ఒక కస్టమర్ నుండి వెంకట సుబ్బారావు రూ.50,000 తీసుకోవటం చూశాడు. డబ్బుపై ఆశ కలిగిన యేసు నాయక్ పక్కా ప్లాన్ వేసి అదే రోజు రాత్రి 10 గంటలకు మంగమూరు డొంక వద్ద ఉన్న సుబాబుల్ గార్డెన్ వద్ద ఒక మహిళ ఉందని మాయమాటలతో నమ్మించి మద్యం సేవించి ఉన్న సుబ్బారావుని అక్కడికి తీసుకువెళ్లి పథకం ప్రకారం కత్తితో దాడి చేసి ఛాతి, తల, భుజం, పొట్ట తదితర భాగాలపై విచక్షణారహితంగా పొడిచి అతన్ని హత్య చేసి, అతని నుండి 3 సెల్ ఫోన్లు, సెల్ షాప్ కీలు, బ్యాంకు ఖాతా పుస్తకం, ఏటీఎం కార్డు, నగదు ఉన్న పర్సు, సిమ్ కార్డులు తీసుకొని శరీరంపై పెట్రోల్ పోసి నిప్పంటించి వెళ్లిపోయిన ఘటనలో సంతనూతల పాడు పీఎస్ లో అప్పటి స్టేషన్ ఎస్సై హుస్సేన్ బాషా కేసు నమోదు చేయగా అప్పటి ఒంగోలు రూరల్ సీఐ మురళీకృష్ణ అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి నిందితుడుని అరెస్టు చేసి రిమాండుకు పంపించి, కోర్టులో అభియోగపత్రం దాఖలు చేసారు. అనంతరం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి. జాలా జోస్ఫిన్ ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్ట్ లో సమయానుసారం హాజరు పరుస్తూ ప్రకాశం జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితుడుపై నేరనిరూపణ చేసినందున జిల్లా సెషన్స్ కోర్ట్ జడ్జి డి అమ్మన రాజా నిందితునికి జీవిత ఖైదు, రూ.1000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. సదరు కేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్ట్ లో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి ఒంగోలు రూరల్ సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ హుస్సేన్ బాషా, కోర్టు లైజన్ ఏఎస్ఐ పి శ్రీనివాసరావు, ఎస్ఎన్‌పాడు కోర్టు కానిస్టేబుల్ కె వెంకట్రావులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# 3 నుంచి 12వ తేదీ వరకు శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సావాలు

### నాకు అమ్మవారు అంటే ఎంతో భక్తి
### హోదాలను దేవస్థానం బయటే వదిలివేయండి
### నేను కూడా ఎమ్మెల్యే అనే హోదాని వదిలిపెట్టి అమ్మవారి గుడిలోకి వస్తాను
### రాజకీయ ఫ్లెక్సీలు కట్టకండి
### నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్, 24)



శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రుల ఉత్సావాల ఏర్పాట్లపై నగర కార్పొరేషన్ కమీషనర్ సూర్యతేజ, ఆర్.డి.ఓ., నగర డి.ఎస్.పి., ఇతర అధికారులతో సన్నాహక సమావేశం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మంగళవారం నిర్వహించారు. సాధారణ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి. దాతలు వచ్చినప్పుడు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలకండని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచించారు. రాజకీయ జెండా, అజెండాలు నాకు ఎన్నికలవేళ మాత్రమే ఉంటాయి. అందుకే రాజకీయాలకు అతీతంగా అందరిని కలుపుకొని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. 18 మందితో ఉత్సవ కమిటీని వేసాం. సమయాభావం వల్ల ఆలయ కమిటీని వేయలేకపోయాము. త్వరలో ఆలయ కమిటీని కూడా వేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నాకు అమ్మవారు అంటే ఎంతో భక్తి. నేను కూడా ఎమ్మెల్యే అనే హోదాని బయట వదిలేసి, అమ్మవారి దేవస్థానంలోకి వస్తానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

# జిల్లా పోలీస్ పెరేడ్ మైదానాన్ని పరిశీలించిన ఎస్పీ

### పెరేడ్ మైదానం నిర్వహణ, మౌలిక సదుపాయాల ఏర్పాటు
### తదితర అంశాలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు
### పెరేడ్స్, డ్రిల్స్, వేడుకలు, స్పోర్ట్ మీట్స్, పోలీస్ సెలక్షన్ ఈవెంట్స్‌కు
### ఉపయోగపడేలా మైదానాన్ని తీర్చిదిద్దాలి
### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 24)

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ పెరేడ్ మైదానాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పరిశీలించి, పెరేడ్ మైదానం నిర్వహణ, మౌలిక సదుపాయాల ఏర్పాటు తదితర అంశాలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు తెలియజేసారు. పెరేడ్ లు, డ్రిల్స్, వేడుకలు, ఆటలు, పోలీస్ స్పోర్ట్ మీట్, పోలీస్ సెలక్షన్ ఈవెంట్స్‌కు ఉపయోగపడేలా బహుముఖ ప్రయోజనకారిగా మైదానాన్ని అన్ని హంగులతో మౌలిక సదుపాయాలు ఉండేలా చక్కగా తీర్చిదిద్దాలని, గ్రౌండ్స్ మెన్ ద్వారా వాటరింగ్, గడ్డి తొలగించుట, గుంతలు లేకుండా నిత్యం పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉంచేలా చూడాలని ఆదేశించారు. రిజర్వు సిబ్బందిలో క్రమశిక్షణ, సమన్వయం కోసం తరచూ పెరేడ్, గేమ్స్ నిర్వహించాలని, తద్వారా సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని, విధుల్లో మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. జిల్లా సాయుధ దళాల పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎస్పీ తెలిపారు. అనంతరం ఎస్పీ పాత పోలీస్ గెస్ట్ హౌస్ ను పరిశీలించి దానికి అవసరమైన మరమత్తులు, నవీనకరణ చర్యలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసారు. ఎస్పీ వెంట ఎఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, సిబ్బంది ఉన్నారు.







## పొలంబడి పిలుస్తుంది రైతులకు ఎంతో మేలు

### ఏవో వెంకటేష్





(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, సెప్టెంబర్ 24)

మండల కేంద్రలో మంగళవారం రోజున మద్రిపూడి, రేగలగడ్డ అను రెండు గ్రామాలల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలనుసరించి వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలోపొలం బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించటం జరిగిందని మద్రిపూడి మండల వ్యవసాయ అధికారి సి హెచ్ వెంకటేష్ తెలిపారు.వ్యవసాయ అధికారి వెంకటేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ పొలం బడి పిలుస్తుంది కార్యక్రమం వల్ల క్షేత్రస్థాయిలోనే అవగాహనతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. మద్రిపూడి మరియు రేగల గడ్డ గ్రామాలల్లో క్షేత్రస్థాయిలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కంది పంటలల్లో రైతులకు పొలం బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి, కంది పంటలల్లో రైతుల తెలిపిన సమస్యలను గుర్తించి పంటలలో వచ్చే కుచ్చు తెగులు నివారణకు ప్రోపర్గేట్ 400 మి. లీ, ఫెనాజాక్విన్ 500 మీ. లీ, స్పైరొమేసిఫిన్ 240 మీ. లీ ఒక ఎకరానికి పిచికారీ చేయాలనీ, వేరు కుళ్ళు నివారణకు బ్లైటాక్స్ ను ఒక లీటర్ నీటిలో 3.0 గ్రా. కలిపి మొదలు బాగా తడిచే విధంగా పిచికారీ చేయాలనీ సూచించారు మరియు రైతులకు చీడపీడ నివారణ చర్యలు తెలిపారు. అలాగే వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు వారు కూడా సంబందించిన సమాచారం రైతులకు అవగాహనా చేశారు. ఈ ముఖ్య కార్యక్రమంలో మద్రిపూడి ఉద్యాన వన విస్తరణ అధికారి ధనలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకుడు పిల్లి శివ శంకర్ రెడ్డి, పశు సంవర్తక శాఖ సిబ్బంది,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 24)

కనిగిరి పట్టణంలోని సమీకృత బాలికల వసతి గృహంలో మంగళవారం సాయంత్రం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కె.భరత్ చంద్ర నేతృత్వంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చదువు, విజ్ఞానం పెంచుకోవడంతోపాటు బాల్య వివాహాలు అరికట్టేందుకు, పౌష్టికాహార లోపంకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. బాలికలకు సమాజంలో ఎదురయ్యే సమస్యలువాటిని ఎదుర్కొనే విధానంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన రక్షణ విధానాలు, బంగారు బాల్యంపై అవగాహన కల్పించారు. న్యాయ సేవాధికార సంస్థ చేస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్, వసతి గృహ సంక్షేమ అధికారిణి ఎస్. జయంతి,ప్రకాశం జిల్లా మండల విద్యాధికారుల సంఘం అధ్యక్షులు దేవిరెడ్డి రామి రెడ్డి, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఐ.సి. డి.ఎస్ సూపవైజర్ కె. సుమతి, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, జి ఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్ న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుని కలిసిన రూప్ కుమార్ యాదవ్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 24)

నగర డిప్యూటీ మేనేజర్, జిల్లా రాజకీయా లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న రూప్ కుమార్ యాదవ్ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. చంద్రబాబు నాయుడు ఆప్యాయంగా ఏం.. రూప్.. బాగున్నావా అని ఆప్యాయత దగ్గరికి తీసుకుని మాట్లాడారు. వీరి ఇరువురు కుశల ప్రశ్నలు వేసుకున్నారు. జిల్లాలో అందర్నీ కలుపుకొని పోవాలని సూచించారు. ఈ విషయం నెల్లూరు పట్టణంలో, నెల్లూరు జిల్లాలో పలువురు రాజకీయ నాయకులు చర్చించుకున్నారు.

# సేవ్ తిరుమల.. సేవ్ టిటిడి.. సేవ్ సనాతన ధర్మ









(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 24)

హిందూ మనోభావాలను అద్దం పడుతూ లడ్డు ప్రసాదంలో జరిగిన అపచారమును మరిచి నోటికొచ్చినట్టు మాట్లాడే వారికి సమాధానం ఇచ్చి ప్రతి హిందువు గర్వపడే స్థాయిలో పవన్ కళ్యాణ్ నిలిచారు. పవన్ కళ్యాణ్ చేస్తున్న 11 రోజులు దీక్ష ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి ఆధ్వర్యంలో నెల్లూరు సిటీ గాంధీ బొమ్మ వద్ద ప్లకార్డుల తో రోడ్డుమీద బైఠాయిస్తూ అతను ధర్మాన్ని కాపాడాలని అంటూ నినదిస్తూ జనసేన పార్టీ నెల్లూరు జిల్లా నాయకులు ఈ రోజు కూడా నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ దేవదేవుడి మహాప్రసాదమైన తిరుపతి తిరుమల లడ్డు ప్రసాదం అపవిత్రం అయింది అంటూ ఆవేదన చెంది... తప్పు ఎవరు చేసినా ప్రజలను చల్లగా కాపాడమని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేస్తుంటే దీక్ష గురించి తెలియని అవివేకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. తన శరీరాన్ని ఐహిక సుఖాలకు దూరం చేసి నేల మీద పడుకుంటూ తింటున్నాడో లేదో తెలియని స్థితి లో దైవచింతనతో దీక్ష చేస్తుంటే సనాతన ధర్మాన్ని కాపాడగలిగే గురువు పవన్ కళ్యాణ్ గారి కంటే మరెవరున్నారు అనిపించింది. దేవుని రథాలు తగలబెట్టినప్పుడో, గుడిలో వెండి సింహాలు దొంగలించినప్పుడో... దేవతామూర్తుల శిల తల నరికినప్పుడో మాత్రమే హడావిడి చేయటం కాదు....ఇటువంటి సమయాల్లో అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు బేషరతుగా మద్దతుగా ప్రతి హిందువు నిలిచి, వారి గళం వినిపించాలి. ఇతర మతాలను మనం ఏమి కించపరచలేదని మతం మన మతాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతలని స్పష్టంగా పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ ప్రాయశ్చిత్త దీక్ష జరిగే 11 రోజులు మద్దతుగా నెల్లూరు జిల్లాలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్క హిందువు సంఘీభావం తెలుపవలసిందిగా పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, జనసేన నాయకులు ఈగి సురేష్, బెల్లపు సుధా మాధవ్,గుర్రం కిషోర్,గీతా వైభవ్ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నజీర్, మహేష్ శర్మ,ఋషి యాదవ్,వెంకటేశ్వర్లు, నందిని,ప్రసన్న,శరవణ, ప్రసన్నకుమార్,బన్నీ వరా, మౌనిష్ ,శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)

ఒంగోలు నగరంలోని పదో డివిజన్లో గల గుర్రం జాషువా కాలనీలో ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ఇంజనీర్ ఇంజనీరింగ్ విభాగ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కాలనీ కాలనీలో ఉన్న కాలువకు చెత్త చెదారం అడ్డుపడి మా ఇళ్లల్లోకి మురుగునీరు వస్తున్నదని వాన పడితే ఈ ఇబ్బంది మరింత ఎక్కువ మురుగునీరు ఇండ్లలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. ఈ సమస్యపై స్పందించిన కమిషనర్ వెంటనే కాలువలో అడ్డుపడిన చెత్తను ప్రతిరోజు తొలగించాలని సచివాలయ శానిటరీ సెక్రటరీకి ఆదేశాలు ఇచ్చారు. అవసరమైతే ఇంజనీరింగ్ సిబ్బంది నుంచి జెసిబి సాయంతో చెత్తను తొలగించాలని సూచించారు. అలానే కాలువ మీద కల్వర్టు నిర్మాణం చేపట్టే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ ఇంజనీర్‌కి ఆదేశాలు ఇచ్చారు. అలానే కాలనీలో రోడ్డును కూడా క్వారీ డస్ట్ వేసి సరిచేయించాలని అసిస్టెంట్ ఇంజనీర్ కు సూచించారు. ఈ పర్యటనలో కమిషనర్‌తో నగరపాలక సంస్థ ఏయ్ సౌజన్య, సంబంధిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మేనిఫెస్టో అమలు చేసిన ప్రభుత్వం

### అయ్యవారిపల్లె పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం





(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 24)

ఈ నెల 24వ తేదీన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల ప్రకారం అయ్యవారిపల్లె పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులైనా సందర్భంగా ఎన్డీఏ మేనిఫెస్టోలో ప్రకటించిన కార్యక్రమాల్ని తూచా తప్పకుండా అమలు జరిపిన ఇది మంచి ప్రభుత్వం అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మార్నేని మాల్యాద్రి, కందుల పిచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ మార్నేని మాలకొండయ్య, మార్నేని రామకృష్ణ, బాసు శ్రీనువాసులురెడ్డి, మన్నం వెంకటేశ్వర్లు, బండారు రాజా, జింకా మధు, చీమలదిన్నె సుమంత్, బోడా రవణయ్య, పత్తిపాటి నరసింహ, రాచపూడి యాకోబు, జడా చిట్టిబాబు, జడా ప్రకాశం, గుంటగాని బాబు, జడా ఇస్రాయేల్, యాసారపు మాలకొండయ్య, గుంటగాని ఎలేష్, సచివాలయ సిబ్బంది స్వాతి పాల్గొన్నారు.

## ప్రజలే చెబుతున్నారు ఇది మంచి ప్రభుత్వం అని విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

- ఖజానా ఖాళీ అయినా...1వతేదీ జీతాలు, ఫించన్లు
- 100 రోజుల్లోనే అద్భుతమైన పాలన అందించాం
- ఉయ్యాలకాలువ కట్టలో సమస్యలన్ని పరిష్కరిస్తా
- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరు నగరం 48వ డివిజన్‌లో ఇది మంచి ప్రభుత్వం
- మంత్రి నారాయణకి ఘన స్వాగతం పలికిన స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 24)

అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అద్భుతమైన పరిపాలన అందించారని ప్రజలే చెబుతుండడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరం 48వ డివిజన్.. ఉయ్యాల కాలువకట్ట తదితర ప్రాంతాల్లో...ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ డివిజన్‌లో పర్యటించారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి స్థానిక నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అడుగడుగునా శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. డివిజన్‌లో ఇళ్ల వద్దకు వెళ్లిన మంత్రి ప్రజలకు ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను అందజేసి వారితో ఆప్యాయంగా మాట్లాడారు. చిన్నారులను పలకరిస్తూ, పెద్దల యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ... మంత్రి నారాయణ పర్యటన డివిజన్‌లో ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ...జగన్మోహన్‌రెడ్డి సంవత్సరానికి రూ. 250ల లెక్కన పెంచారని...కానీ చంద్రబాబు ఇచ్చిన మాటని తప్పకుండా ఒకే సారి వెయ్యి రూపాయలు పెంచడాని ఫించనుదారులే ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా రూ.3000 పించన్‌ను రూ.4000లకు చేశారని, దివ్యాంగులకు ఏకంగా రూ.6000 పెన్షన్ నగదు ఇస్తున్నామన్నారు. చంద్రబాబునాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడన్నారు. అదే విధంగా నిరుద్యోగు యువత కోసం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 16437 మందికి ఉపాధి కల్పించేవిధంగా చర్యలు తీసుకున్నామన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక 1వతేదే ఉద్యోగస్తులందరికి జీతాలు ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఏ రోజు జీతాలు పడుతాయో తెలియని పరిస్థితిలో ఉద్యోగులు పని చేశారని విమర్శించారు. అధికారులు హ్యాపీగా ఉంటేనే పరిపాలన సక్రమంగా ఉంటుందని ఆలోచన చేసే ముఖ్యమంత్రి చంద్రబాబు అని చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వ ఖజానా ఖాళీ అయినా... రూ. 10 లక్షల కోట్లు అప్పులో ఉన్నా...1వతేదీ ఉద్యోగులకి జీతాలు, ఫించనుదారులకు ఫించన్ల పంపిణీ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ప్రశంసించారు. అదేవిధంగా గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ.1674 కోట్ల నిధులను రైతులకు ఇవ్వడం జరిగిందని చెప్పారు. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసి అభివృద్ధిని మరచిపోతే... కూటమి ప్రభుత్వం రాగానే రూ.1452 కోట్లు పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు తీయిస్తున్నామన్నారు. పేదవాడు 5 రూపాయలకే కడుపునిండా భోజనం చేసే అన్నక్యాంటీన్లను మూయించి... 2 లక్షల 25వేల మంది పేదల నోటికాడ కూడు తీయించిన శాపమే కొట్టి జగన్‌కు 11 సీట్లకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. అలాంటి కూటమి ప్రభుత్వం రాగానే పేదలను దృష్టిలో పెట్టుకుని చెప్పిన మాట ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 175 అన్నక్యాంటీన్లను రీఓపెన్ చేశామని తెలియజేశారు. మిగతా క్యాంటీన్లను కూడా ఈ నెలాఖరులోపు పునః ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. అదే విధంగా రూరల్ నియోజకవర్గంలో అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ప్రజలకు నష్టం సమకూర్చే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశామని చెప్పారు. ఇలా అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అద్భుతమైన పరిపాలన అందించారని...తామంతా సంతోషంగా ఉన్నామని ప్రజలే చెబుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఉయ్యాల కాలువ కట్ట ప్రాంతానికి వచ్చానని..అప్పుడే స్థానికులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని గుర్తు చేశారు. త్వరలోనే ఉయ్యాల కాలువ కట్టకు రెండు పక్కల రివిట్ మెంట్ ఏర్పాటు చేసి దీనిపై స్లాబ్ కూడా వేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఆర్థిక పరిస్థితిని బట్టి...ఈ కార్యక్రమాన్ని విడతల వారీగా పనులు చేసి పూర్తి చేస్తామని చెప్పారు. ముఖ్యంగా విద్యుత్ వైర్లతో ప్రాబ్లం ఉందని స్థానికులు చెప్పారని...దానిని కూడా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడానని...ఇబ్బంది కరంగా వైర్లను భూమిలో నుంచి లాగుతామని అధికారులు చెప్పారని...త్వరలోనే ఆ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను మంత్రి ఆదేశించారన్నారు. అనంతరం కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ...ఇది మంచి ప్రభుత్వం...మంచి మంత్రి పొంగూరు నారాయణ అని అన్నారు. నారాయణ జిల్లాకి మంత్రి అవ్వడం మన అదృష్టమని తెలిపారు. మంత్రి అంటే నారాయణ ఉండాలన్నారు. నిత్యం ప్రజా సమస్యలపైనే ఆయన పోరాటం చేస్తుంటారన్నారు. మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిపై తనదైన శైలిలో సెటైర్లు వేశారు. ఇంకా ఆయన పలు విషయాలను మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉలవపాడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బి తిరుమల జ్యోతి




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 24)

మండల కేంద్రమైన ఉలవపాడు-2 రైతు భరోసా కేంద్రంలో మంగళవారం ఉలవపాడు 1, 2 వ్యవసాయ, అనుబంధ శాఖలతో కలిపి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిని బి.తిరుమల జ్యోతి మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో ప్రస్తుతం ఈ పంట ఈ కేవైసీ పీఎం కిసాన్ కిసాన్ 18 రిలీజ్ వరిలో కొత్త రకాల గురించి వివరించడం జరిగింది. హార్టికల్చర్ ఆఫీసర్ మామిడి తోపాటు కూరగాయల సాగు సబ్సిడీ వివరాలు తెలిపారు. ఫిషరీస్ వారు వారి సబ్సిడీ గురించి, నేచురల్ ఫార్మింగ్ బి. రమేష్ మరియు అరుణ కషాయాల తయారీ, ఆర్గానిక్ ఫార్మిమింగ్ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఆర్. శివ, గ్రామ సర్పంచ్ మాణికల విజయలక్ష్మి, హార్టికల్చర్ ఆఫీసర్ బి జ్యోతి, ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బి తిరుమల జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఒక వరం

### రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 24)

పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం రైతులకు ఒక వరం లాంటిదని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కోటంరెడ్డి. శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం రూరల్ మండలంలోని ఆమంచర్ల గ్రామంలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు అన్నారు. అందులో భాగంగానే ఈ పొలం పిలుస్తుందనే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు తగు సలహాలు సూచనలు ఈ కార్యక్రమంలో ఇస్తారన్నారు. అధిక దిగుబడులు వచ్చేందుకు కూడా రైతులకు వ్యవసాయ అధికారులు అనేక సూచనలు ఇవ్వటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం ప్రతి మంగళ, గురువారాల్లో నిర్వహిం చబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమంచర్ల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## హాజీపురంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 24)

మండల కేంద్రంలో రైతు సేవ కేంద్రం, హాజీపురం రైతు సేవ కేంద్రం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తీర్ణ కార్యక్రమం వ్యవసాయ శాఖ అనుబంధ శాఖలైన పశుసంరక్షణ శాఖ ఉద్యానవన శాఖ శాస్త్రవేత్తలు, ప్రజా ప్రతినిధులు పొలం బాట పంట సాగు చర్యల గురించి రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార రైతులకు చేరువ చేయడం వ్యవసాయ అనుబంధ శాఖల పథకాలపై అవగాహన కల్పించడం క్షేత్ర సమస్యలు తక్షణం కల్పించడం తక్కువ పెట్టుబడి అధిక ఉత్పత్తి ఎక్కువ నికర ఆదాయం దిశగా రైతులకు కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ఏడి ఈ.వెంకటరమణ , ఏవో ఈ వి రమణ పశుసంవర్ధన శాఖ అధికారి రాజశేఖర్,ఎంపీడీవో నిర్వహణ అధికారి జీవి కృష్ణారావు, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, నరసయ్య రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వీఏఏలు పాల్గొన్నారు.





## ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎన్ ఆవిర్భావ దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 24)

మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నందు ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ జి. లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ దశ నుంచే సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఎన్.ఎస్.ఎస్




ప్రోగ్రాం ఆఫీసర్ వై.సుధాకర బాబు మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావం, ప్రాముఖ్యతను వివరించారు. ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు సామాజిక స్పృహ, పర్యావరణ పరిరక్షణ, సేవా తత్పరత, దేశభక్తి కలిగి ఉండాలని తెలిపారు. కళాశాలలో వాలంటీర్లు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను గురించి తెలిపి, రాబోయే రోజుల్లో మరిన్ని


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51,
NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA

# దామచర్ల సత్యకు అభినందనలు తెలిపిన దొడ్ల మహేందర్ రెడ్డి యూత్ ఫోర్స్



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, సెప్టెంబర్ 24)
ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం పరిధిలో ఉన్న టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం గ్రామనివాసి తెలుగుదేశం పార్టీ సీనియర్ సీనియర్ నాయకుడు అందరివాడు అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితుడు అయిన దామచర్ల సత్యకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నామినేటెడ్ పోస్టుల్లో భాగముగా దామచర్ల సత్యకు ప్రత్యేకంగా ఆయనకి ఆంధ్రప్రదేశ్ పోర్టులు, హార్బర్స్ నిర్వహణ కమిటీ మారీ టైం చైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేకంగా సింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామ నివాసి దొడ్ల కరుణాకర్ రెడ్డి కుమారుడు దొడ్ల మహేందర్ రెడ్డి ప్రత్యేకంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు ఆయనతోపాటు సీనియర్ పాత్రికేయుడు మూలగుంటపాడు గ్రామ నివాసి సతీష్ రెడ్డి కూడా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు సింగరాయకొండ గ్రామ మేజర్ పంచాయతీ పదో వార్డు సభ్యుడు ఓలేటి రవి శంకర్ రెడ్డి దామచర్ల సత్యకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీలో ఆవిర్భావం నుంచి వారి వంశపరంగా పార్టీని నమ్ముకుని ఒకే పార్టీ మీద నిలబడి ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన అదరకుండా బెదరకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ ఆదేశాలు పాటిస్తూ నియోజకవర్గంలోనే గాక రాష్ట్ర వ్యాప్తంగా పార్టీని తనదైన శైలిలో బలోపేతం చేస్తూ పార్టీకి అన్ని విధాలుగా సహకారాలు అందిస్తూ ముందుకు నడిపిస్తూ అన్ని వర్గాల ప్రజల సహాయ, సహకారాలతో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసిన తన వంతుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా దామచర్ల సత్యని తన వంతుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా గుర్తించి ఆయనకి నామినేటెడ్ పోస్టు కేటాయించిన శుభ సందర్భంగా దొడ్ల మహేందర్ రెడ్డి బృందం ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# దామచర్ల సక్కుబాయ్యమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో "స్వర్ణ ఆంధ్ర 2047" పై ఆలోచనలు, సలహాలు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)
దామచర్ల సక్కుబాయ్యమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) , సంస్థా శిక్షణ ఉపాధి ప్రోత్సాహక కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో "స్వర్ణ ఆంధ్ర 2047" పై ఆలోచనలు, సలహాలు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాలలో జరిగింది. ఇందులో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డోలా అనంత లక్ష్మి స్వర్ణ ఆంధ్ర 2047 పై వచ్చిన ఆలోచనలు, సలహాలను ఇవ్వాలని కోరారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డోలా అనంత లక్ష్మి మాట్లాడుతూ ప్రధాన రంగాల్లో లక్ష్యాలు, వ్యవసాయ రంగంలో సమర్థత,పారిశ్రామికీకరణ, ఆర్థిక వృద్ధి, ఆధునిక విద్యా వ్యవస్థ, ఆరోగ్య రంగం అభివృద్ధి, సాంస్కృతిక మరియు పర్యాటక రంగం, పర్యావరణ పరిరక్షణ, డిజిటల్ ఆంధ్ర, "స్వర్ణ ఆంధ్ర 2047" వివిద రంగలో ఆలోచనలు, సలహాలను విద్యార్థులను ఆమె కోరారు. కార్యక్రమంలో స్టెప్ మేనేజర్ పి.శ్రీమన్నారాయణ ,అదనపు నాక్ కోఆర్డినేటర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, జవహర్ నాలెడ్జ్ కేంద్రం కోఆర్డినేటర్ డా. ఏ.వి. రాజ్య లక్ష్మి , జవహర్ నాలెడ్జ్ కేంద్రం ఫుల్ టైమ్ మెంటర్ జె.ఎన్. సురేష్ కుమార్‌గా ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి తమ ఆలోచనలు, సలహాలను సమర్పించారు. ఈ కార్యక్రమం ద్వారా స్వర్ణ ఆంధ్ర 2047 లక్ష్యాలను సాధించడానికి విద్యార్థులు, అధ్యాపకులు సక్రమంగా ముందడుగు వేసి, తమ అభిప్రాయాలను వ్యక్తపరచడం జరిగింది. భవిష్యత్ అభివృద్ధికి సలహాలు, ఆలోచనలు సమర్పించడంలో ప్రతి ఒక్కరి సహకారం మరింత అవసరం.

# ఏపి వరద బాధితులకు రిటైర్ ఆర్మీ ఉద్యోగులు 70వేలు విరాళం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 24)
గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని గిద్దలూరులోని మాజీ జవాన్లు మర్యాదపూర్వకంగా కలిసి విజయవాడ వరద బాధితుల సహాయార్థం తమ వంతు సహకారంగా రూ. 70,000-00 అక్షరాల డెబ్భై వేల రూపాయలు చెక్కు ద్వారా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ దేశరక్షణ కోసం తమ సేవలను అందించి, పదవీ విరమణ పొందిన అనంతరం కూడా ప్రజలకు ఏ సమస్య వచ్చిన వారంతా ముందుకు రావటం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిసి అంకన్న, ఎం కోటిరెడ్డి, ఎస్ వేణుగోపాల్ రావు , మానం వెంకట రెడ్డి , సిహెచ్ లక్ష్మణ్ బాబు, డిఎస్ ప్రసాద్, ఓ. శ్రీనివాసులు, కెపి వెంకటేశ్వర్లు, పి. శ్రీనివాసులు, పుల్లయ్య, కె. శివారెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ గా లక్ష్మణ్ నాయక్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 24)
పొదిలి ఆర్‌డబ్ల్యుఎస్ డిఈగా లక్ష్మణ్ నాయక్ మంగళవారం ఆయన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో ఉదయగిరి సబ్ డివిజన్ నుంచి పొదిలి కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఏఈలు, కార్యాలయ సిబ్బంది ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గిద్దలూరు ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రూ.2.5 లక్షల విరాళం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 24)
గిద్దలూరు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అపుస్మా గిద్దలూరు యూనిట్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ మరియు విజయవాడ వరద బాధితుల కొరకు విరాళాలు సేకరించి గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి రెండు లక్షల యాభై వేల రూపాయల విరాళాన్ని డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో అందజేశారు .గిద్దలూరు పట్టణంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటిన్ కు రూ 1,00000-00 ఒక లక్ష రూపాయలు, విజయవాడ వరద బాధితులకు రూ. 1,50000-00 లక్ష యాభై వేల రూపాయలు మొత్తం 2,50000-00లు ఎమ్మెల్యే గారికి అందచేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి విరాళాలు అందించిన ప్రతీ ఒక్క ప్రైవేట్ స్కూలు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ అపుస్మా అధ్యక్షులు పి.సుధీర్ కుమార్ రెడ్డి, కార్యదర్శి జెడ్.చంద్రశేఖర్, కోశాధికారి కె.గణేష్ యాదవ్, మరియు వివిధ పాఠశాలల కరెస్పాండెంట్లైన డి.జి.బ్రహ్మానంద రెడ్డి (సూర్యా విద్యానికేతన్), జి.రంగస్వామి రెడ్డి (విశ్వభారతి స్కూల్), పి.మణిచైతన్య (స్ప్రింగ్ బోర్డ్ స్కూల్), పి.వి.సుబ్బారెడ్డి (గీతాంజలి స్కూల్), షేక్ అచ్చుకట్ల ఖాజావలి (వినూత్నా విద్యానికేతన్), జి.వెంకటరామి రెడ్డి (సాయి టెక్నో స్కూల్), యం.గోపాల్ (జి.ఆర్. స్కూల్), యస్.శ్రీనివాసులు (కవిత స్కూల్), డి.నాగేశ్వర రెడ్డి, జి.లక్ష్మీనారాయణ, కె.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 23వ డివిజన్‌లో ఇది మంచి ప్రభుత్వం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)
ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాల మేరకు ఒంగోలు నగరం, 23 వ డివిజన్ నందు 'ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ప్రజలందరితో మమైకమై 23వ డివిజన్ సభ, స్వచ్ఛత హై సేవ -2024 కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు పలు ప్రజా సమస్యలయిన రేషన్ కార్డు సమస్యలు , పింఛను సమస్యలు, నీటి, డ్రైనేజీ సమస్యలు వంటి పలు అంశాలపై ప్రజల నుంచి వచ్చిన వినతులు నోట్ చేసుకున్నారు. టిడిపి నాయకులు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగు దేశం పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం, ఒంగోలు పార్లమెంట్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి గోపు వీరాంజనేయులు, 106 బూత్ ఇంచార్జి షేక్ అక్బర్ బాషా, వీఆర్వో కృష్ణారావు, వార్డ్ అడ్మిన్ బలరాంరెడ్డి, టిడిపి నాయకులు బుదాటి బదరీ నారాయణ , అశ్రఫ్ అబ్దుల్లా, హనుమంతరావు, వార్డ్ పోలీసు చిరుతోటీ దీపిక, సచివాలయ సిబ్బంది, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# 20 సూత్రాల పథకం కమిటీ చైర్మన్‌గా లంకా దినకర్ నియామకంపై హర్షం

**అభినందించిన టిడిపి జిల్లా అధికార ప్రతినిధి శాసనాల**



(షణ్ముఖ వెలుగు, విజయవాడ, సెప్టెంబర్ 24)
రాష్ట్ర ప్రభుత్వ 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్‌గా లంకా దినకర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా విజయవాడ లోని ఆయన నివాసంలో దినకర్‌ను రాష్ట్ర టిడిపి పరిశీలకులు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శాసనాల మాట్లాడుతూ తనకు చిరకాల మిత్రులు లంకా దినకర్‌కు కీలకమైన నామినేటెడ్ పదవి రావడం హర్షణీయమన్నారు. ప్రకాశం జిల్లాలో నాడు టిడిపి ఆవిర్భావ సమయంలో దినకర్ తండ్రి బోస్ పోషించిన పాత్ర కీలకమని గుర్తు చేశారు. దినకర్ కుటుంబ సభ్యులతో గత నాలుగు దశాబ్దాలకు పైగా నాకు సంబంధాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.

# వరదబాధితులకు విరాళం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)
కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ వారు విజయవాడ వరద భాదితులకు ఒక్క లక్ష రూపాయలు విరాళం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండవ మురళీకృష్ణ ఉన్నారు.

# ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసి ధన్యవాదాలు తెలియజేసిన గౌతమ్ రాజ్



(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, సెప్టెంబర్ 24)
రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నాడు విడుదల చేసిన నామినేటెడ్ పదవులలో జిల్లాలో కీలక పదవులు దక్కాయి. జనసేన పార్టీ నుండి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజు కు ఏపీ టూరిజం శాఖ డైరెక్టర్ గా కూటమి ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్‌ను మంగళగిరి కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని గౌతమ్ రాజు పవన్ కళ్యాణ్ కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలువురు జనసేన నాయకులు,అభిమానులు మరియు చరవాణి ద్వారా గౌతమ్ రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తిరుమల లడ్డుపై వేమిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

**ప్రభుత్వ తీసుకున్న నిర్ణయం హర్షణీయం**




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్, 24)
ప్రపంచవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన తిరుపతి, తిరుమల దేవస్థానం లడ్డు వివాదంలో కల్తీ జరిగిందంటూ వచ్చిన ఆరోపణలు ప్రపంచవ్యాప్తంగా భక్తులు అయోమయానికి గురి అయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుత శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి సంచలనం వ్యాఖ్యలు చేశారు. నెల్లూరు జిల్లాలోని ఇందుకూరుపేటలో ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మంగళవారం మాట్లాడారు. వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి 2019- 2021 మధ్యకాలంలో టిటిడి బోర్డు సభ్యురాలుగా, పర్చేసింగ్ కమిటీ సభ్యురాలుగా కొనసాగారు. దీంతో ఆమె పై ఆరోపణలు రావడంతో ఆమె క్లారిటీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కల్తీ నెయ్యిపై విచారణ చేపట్టడం హర్షణీయమని పేర్కొన్నారు.

# పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన టీడీపీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీకి అభినందనలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)
పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమించిన టీడీపీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీకి మున్సిపల్ కార్పొరేషన్ నందు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, నగర మేయర్ గంగాడ సుజాత, వినుకొండ సుబ్రహ్మణ్యం లు అభినందనలు తెలిపారు.

# కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే దామచర్ల








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)
ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ప్రకాశం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రకాశం భవనంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ పరిశీలకులు సుబ్రమణ్యం, ఒంగోలు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, కామేపల్లి శ్రీనివాసరావు, గుర్రాల రాజ్ విమల్, బండారు మదన్, పావూరి వెంకటేశ్వరరెడ్డి, ముత్తన్న శ్రీనివాసరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బోను దుర్గా ఆధ్వర్యంలో కళా ప్రదర్శన










(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)

అఖిల కళాకారుల ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వాహకురాలు బోను దుర్గా అధ్యక్షతన ఒంగోలు నగరంలో కళా ప్రదర్శనను చేపట్టారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం కోసం మంగళవారం విరాళాల సేకరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా నగరంలోని కర్నూల్ రోడ్ బైపాస్ వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్, ట్రంక్ రోడ్ మీదుగా అంబేద్కర్ భవనం వరకు సాగింది. ఈ కళా ప్రదర్శన ర్యాలీ నందు సాంస్కృతిక కళలు ఉట్టి పడేలా ఆకర్షణగా నిలిచాయి. అనంతరం అంబేద్కర్ భవన్‌లో జరిగిన సభలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని కళాకారుల గొప్పతనం గురించి వివరించారు. అనంతరం కళాకారులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ అప్పారావు, అంగలకుర్తి ప్రసాద్, దేనుకొండ సుబ్బయ్య, అనంతలక్ష్మి, లక్ష్మీ తులసి, తాళ్లూరి శ్రీదేవితో పాటు పలువురు కళాకారులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం

(షణ్ముఖ వెలుగు, చేజర్ల, సెప్టెంబర్ 24)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఆత్మకూరు శాసనసభ్యులు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనల మేరకు ఈ నెల 24వ తేదీ చేజర్ల మండలం గొల్లపల్లి గ్రామంలో రామ టిడిపి నాయకులు ఉడత హాజరత్తయ్య , బిఎల్ఏ ఉడత త్రిబువన్ బాబు, యరగర్ల మాల్యాద్రి, పలమాల పెద్ద పుల్లయ్య ,సచివాలయం పోలీస్ అయిషా, వ్యవసాయ శాఖ లాలి కౌసల్య, గ్రామ యువత గ్రామస్తులు, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్



(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, సెప్టెంబర్ 24)

ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం పెద్ద చెర్లోపల్లి మండలంలోని జి లింగన్నపాలెం గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.48,500 స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యక్తుల యొక్క సమాచారాన్ని ఎవరైనా ఇచ్చినట్లయితే అట్టివారి వివరాలు బయటకు రాకుండా ఆ అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొన్న వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## రామాయపట్నంలో అక్రమ మద్యం పట్టివేత

ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 24)

ఉలవపాడు మండల పరిధిలోని రామాయపట్నంలో మంగళవారం సాయంత్రం ఉలవపాడు ఎస్ఐ కె.అంకమ్మ తమ సిబ్బందితో బెల్టుషాపులుపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జమ్మూ కిరణ్ అనే నిందితుడుని అరెస్టు చేసి అతని వద్దనున్న 54 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలో ఎస్ ఐ కె అంకమ్మతోటి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ ఎస్ ఎస్ దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు సెప్టెంబర్ 24)

మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ఎమ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, నందు ప్రిన్సిపల్ గారపాటి గోపీచంద్ ప్రకాష్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ కు చురుకుగా పని చేసిన వారికి ప్రోత్సాహక బహుమతులను ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అందచేశారు. తరువాత ఎన్ ఎస్ ఎస్ ఆవశ్యకతను ప్రిన్సిపాల్ గారపాటి గోపీ చంద్ ప్రకాష్, అధ్యాపకులు హనుమంతరావు, మల్లికార్జున, శ్రీనివాసులు, సుభాషిణి, వెంకటేశ్వర్లు, రఫీ, గంగాభవాని, సుబ్బాచారి, వల్లూరయ్య వివరించారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ డే సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.



## కిక్కిరిసిన కాకాణి నివాసం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 24)

నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసిపోయింది. ఉదయం నుంచి జిల్లా వ్యాప్తిగా పెద్ద ఎత్తున తరలివచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాలతో పాటు, కందుకూరు నియోజకవర్గంతో కలిపి 11 నియోజకవర్గాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో విజయ ఢంకా మోగించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కాకాణి పిలుపునిచ్చారు.




## యర్రగొండపాలెం తహశీల్దార్‌గా ఎ బాలకిషోర్

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 24)

యర్రగొండపాలెం నూతన తహశీల్దార్ గా ఏ బాలకిషోర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో ఆయన యర్రగొండపాలెంకు బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది, విఆర్ఓలు, ఇతర సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు.



## మురారిపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 24)

మండలంలోని మురారి పల్లి గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో పత్తి, మిరప పంట తోటలను పరిశీలించి తెగుళ్లపై వివిధ రకాల సలహాలు సూచనలు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి శేషారెడ్డి, హార్టికల్చర్ అధికారి ఆదిరెడ్డి, ఏవో మాల్యాద్రిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలు, దొంగతనాలు, దౌర్జన్యాలు చేస్తే ఎవరిని వదలం

దొరవారి సత్రం ఎస్ఐ అజయ్ కుమార్ వెల్లడి




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, సెప్టెంబర్ 24)

ఆదివారం మోదుగులపాలెం గ్రామం నందు జరిగిన గొడవలలో మాయారి సుబ్రహ్మణ్యం గాయపడిన కేసు నందు ముద్దాయి అయిన శాంతాలం మాధవయ్య తండ్రి పేరు మణి, అను అతనిని మంగళవారం రోజు అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించడం జరిగింది. సదరు కేసు నందు మిగిలిన ముద్దాయిలను త్వరలోనే అరెస్టు చేస్తాం బరవాడి సత్రం ఎస్సై తెలిపారు. దొరవారిసత్రం మండల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడినా, గొడవలకు దిగిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా రౌడీ షీట్లు ఓపెన్ చేయబడతాయని ఎస్సై అజయ్ కుమార్ మీడియా ముఖంగా తెలిపారు.

## టీడీపీలో చేరిన నెల్లూరు 33వ డివిజన్ వైసీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 24)

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 33వ డివిజన్ వైసిపి నాయకులు, వైసిపి జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ అలగల ప్రభాకర్ , వైసిపి నాయకులు షేక్ సాదిక్, మహిళం భాష, హరి, పవన్ గౌడ్, మీరా, మున్నా, చంద్రశేఖర్, ఫయాజ్, పవిత్ర, నౌషద్, నరేష్, ఇంతియాజ్, ఆన్సర్, వాసు, గణేష్, కరుణాకర్, హరి, సాయి, దేవ, బాబు, నేడు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జు మన్నెం పెంచల్ నాయుడు, జలదంకి సుధాకర్, టిడిపి నాయకులు హజరత్ నాయుడు, కటారి వెంకటరమణ, తుమ్మల శ్రీనివాస నాయుడు, శామ్యూల్, కిషోర్ రాజు, నాగేంద్ర సింగ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.